మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను

శ్రీచక్ర

డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్

9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 19 | కర్నూలు | మంగళవారం 11 ఫిబ్రవరి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## స్వర్ణాంధ్ర విజన్-2047 లో భాగస్వాములు కావాలి

గత ప్రభుత్వ అక్రమాల్లో విచారణకు సహకరించాలి
ఒక్కరైతు కూడా ఆత్మహత్య చేసుకోకూడదన్నదే లక్ష్యం
హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాల
అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి
చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా రుణాలు అందించాలి
బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి



అమరావతి,ఫిబ్రవరి10(శ్రీచక్ర) : స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ఎస్ఎల్‌బీసీ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల వ్యవహారంలో దర్యాప్తు సంస్థలకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రజల ఆహార అలవాట్లు చాలా మారాయి. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోంది. హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలని అన్నారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదు. అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి. ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసింది. గత ప్రభుత్వ అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి. పీఎం సూర్యఘర్ కింద ఏడాదిలో 20లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం' అన్నారు. ఎంఎస్ఎంఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, అందుకు బ్యాంకులు సహకరించాలన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణల్లో దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి పిఎం సూర్యఘర్ పథకం కింద ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యంఎస్ఎల్ బిసి సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని...వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమని సీఎం అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కవ వృద్ధి సాధించే అవకాశం ఉందని...దీనికి బ్యాంకుల నుంచి తగిన మద్దతు కావాలని సిఎం కోరారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని...దీనికి అనుగుణంగా పంటల సాగు కూడా మారుతోందని అన్నారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టికర్చల్ సాగు వస్తుందని...దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు హార్టికల్చర్ రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగుచేసే రైతులకు బ్యాంకులు సాయపడాలన్నారు. అన్ని అర్హతలు ఉన్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలని సీఎం అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని జీవాలు ఉంటే మంచి ఆదాయం వస్తుందని....డైరీ రంగాన్ని ప్రోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంటలు పారబోసేపరిస్థితి వస్తోందని....దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రొడక్ట్ ఫర్ ఫెక్షన్ పైనా తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని.....పంటలు, ఉత్పత్తులకు విలువ పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు.ప్రకృతి సేద్యం గేం ఛేంజర్‌బ్యాంకులు అంటే రుణాలు మాత్రమే కాదు....సాగులో కొత్త విధానాలను ప్రోత్సహించేలా పనిచేయాలని సీఎం అన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో విపరీతంగా పురుగుమందుల వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకృతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలం హార్టికల్చర్ సాగుతో పాటు ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదురాష్ట్రంలో రైతుల ఆత్మహత్య మాటే వినిపించకూడదని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన మార్గాన్ని అన్వేషిస్తున్నామని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉ



ందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. ఎంఎస్ఎంఈ లకు తగినప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నామని అన్నారు. అది సాకారం కావాలంటూ చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలి అని సిఎం అన్నారు.దర్యాప్తు సంస్థలకు సహకరించండిగత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలు దెబ్బతిన్నాయని...వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని..దీనికి బ్యాంకుల సహకారం ఎంతో కీలకం అని సిఎం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆయా శాఖల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేస్తోందని...ఈ విచారణకు బ్యాంకు నుంచి కొంత సమాచారం కూడా అవసరం అవుతుందన్నారు.

## శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు సిఎంకు ఆహ్వానం

అమరావతి,ఫిబ్రవరి10(శ్రీచక్ర) శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం అందింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆలయ అధికారులు, అర్చకులు ఆహ్వానించారు. సచివాలయంలో సీఎంను కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి, ప్రధాన అర్చకులు అందించారు. ఈనెల 21వ తేదీ నుంచి మార్చి 6వ తేదీ వరకు శ్రీకాళహస్తిలో జరిగే బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాలని సీఎంను కోరారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు సీఎం చంద్రబాబుకు స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఉత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, అధికారులను సీఎం అడిగి తెలుసుకున్నారు.



## పరీక్షలే సర్వస్వం కాదు..మనం రోబోలం కూడా కాదు

పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందుకు సాగాలి
బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి
తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు
పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(శ్రీచక్ర) : తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా



వర్చువల్‌గా పాల్గొన్నారు. 'ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితంకాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి' అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది.


## పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ ట్వీట్

### ధన్యవాదాలు తెలిపిన పవన్‌కల్యాణ్

అమరావతి,ఫిబ్రవరి10(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల వైరల్ ఫీవర్‌తో ఇబ్బంది పడుతున్నారు. అయితే పవన్ త్వరగా కోలుకోవాలని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ సోషల్ మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. అయితే దీనిపై స్పందిస్తూ పవన్ కల్యాణ్ రీ ట్వీట్ చేశారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్‌కు పవన్ కల్యాణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "మీరు నాపై చూపిన సానుభూతి, విషెస్, మీ మాటలు నాకు అపారమైన శక్తినిచ్చాయి" అని పవన్ కల్యాణ్ రీ ట్వీట్ చేశారు. కాగా ఇటీవల పవన్ కల్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్‌తోపాటు స్పాండిలైటిస్‌తో బాధపడుతున్నారు. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం పవన్ విశ్రాంతి తీసుకుంటున్నారు. కొన్ని రోజుల క్రితం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశానికి కూడా పవన్ కల్యాణ్ హాజరు కాలేదని సమాచారం. పవన్ అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న జనసైనికులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నారు.

## అర్చకులు రంగరాజన్‌పై దాడి ఎంతో కలిచివేసింది : పవన్ కల్యాణ్

అమరావతి,ఫిబ్రవరి10((శ్రీచక్ర) చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. "టెంపుల్ మూమెంట్ " అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో



రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు. రంగరాజన్‌పై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలని అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ని పరామర్శించి, అండగా ఉండాలని జనసేన పార్టీ తెలంగాణ విభాగానికి ఆదేశించారు.

## తిరుపతి లడ్డూ ఆరోపణలతో ఇరుక్కున్న బాబు

### బయట పడేందుకు నానా తంటాలు: అంబటి

గుంటూరు,ఫిబ్రవరి10(శ్రీచక్ర) తిరుమల లడ్డూపై ఆరోపణలు చేసి చంద్రబాబు ఇరుక్కుపోయారని వైఎస్సార్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఈ విషయమై సోమవారం అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు.'తిరుపతి లడ్డూ వ్యవహారం నుంచి బయటపడడానికి బాబు ప్రయ యత్నిస్తున్నారు. రాజకీయంగా లబ్ధి పొందడానికే చంద్రబాబు తిరుపతి లడ్డూపై ఆరోపణలు చేశారు. లడ్డూలో జంతువుల కొవ్వు ఉందని అబద్ధం చెప్పారు. తిరుమల లడ్డూకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది.తిరుమల లడ్డూల తయారీకి నెయ్యి సరఫరాకు ఒక పద్ధతి ఉంది.ఏఆర్ డెయిరీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాకే నెయ్యి సరఫరా ప్రారంభించారు. టెస్టుల్లో ఫెయిలైన ట్యాంకర్లను వెనక్కి పంపుతారు. వైఎస్ జగన్‌హయాంలోనూ ట్యాంకర్లను వెనక్కి పంపారు.దైవాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు రాజకీయంగా లబ్ధి పొందాలనుకున్నారని అంబటి రాంబాబు అన్నారు. చంద్రబాబు నాయుడు అబద్దాలకు అంతులేకుండా పోయిందని వైసిపి మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. కూటమి సర్కార్ పై మంత్రి రాంబాబు మండిపడ్డారు. అబద్దాలు, మోసాలతో కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు చేశారు. జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కారు కూతలు కూస్తున్నారని, 9 నెలల్లో చంద్రబాబు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శలు గుప్పించారు. ఇప్పుడు ఎవరి కాలర్ పట్టుకోవాలి, ఎవరి మెడ పట్టుకోవాలని ప్రశ్నిస్తున్నారు.

# సంపాదకీయం

## ఇక దేశంలో బీజేపీయేనా


దేశంలో ఇక వేరే పార్టీలు పోటీ చేయడం అనవసరం. ఎందుకంటే.. మోదీ దెబ్బకు దేశమంతా కమలం పార్టీనే అధికారంలోకి వస్తుంది. ఎందుకు వస్తుంది? ఎలా వస్తుంది? అన్నది పక్కన పెడితే ఇక ఏ ఎన్నికలు జరిగాన మోదీ ముందు ఇతర పార్టీలు మోకరిల్లించాల్సిందే. అనేక విషయాలు బీజేపీ విజయానికి పనిచేస్తాయి. అది బయటకు చెప్పలేనివి కొన్ని అయితే.. మోదీ ఇమేజ్.. పరిపాలన మరికొన్ని కమలం పార్టీకి అనుకూలంగా మారుతున్నాయి. వరసగా కొన్ని దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉంటున్న రాష్ట్రాల్లో సయితం బీజేపీ తన హవాను కొనసాగిస్తుంది. ఒక్కటి కాదు. రెండు కాదు దేశమంతా కాషాయ జెండా రెపరెపలాడనుంది. ఇక ఇతర పార్టీలు.. అంటే ప్రాంతీయ పార్టీలు కూడా తాము తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీకి తలవంచక తప్పదు. ఒకప్పుడు ఉత్తర భారతానికే పరిమితమయిన బీజేపీ ఇప్పుడు దక్షణాదిన కూడా విస్తరించింది. హర్యానా, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ లలో అధికారంలోకి వచ్చింది. బలహీనంగా ఉన్నచోట్ల పొత్తులతోనూ, బలమైన చోట ఒంటరిగా పోటీ చేస్తూ బీజేపీ స్వీప్ చేసేస్తుంది. ఇక తెలంగాణ, తమిళనాడుపై తర్వాత కమలనాధుల కన్ను పడుతుందని చెప్పాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. ఒడిశాలో కొన్ని దశాబ్దాల నుంచి బీజేపీ అధికారంలోకి రాలేదు. అక్కడ నవీన్ పట్నాయక్ పాతుకుపోయినా 2024 ఎన్నికల్లో మాత్రం ఆయనను ఓడించి ఒడిశా గద్దెనెక్కింది,ఈవీఎంల పై నెపం మోపినా వేస్ట్. ఎందుకంటే మోదీ చరిష్మా బలంగా పనిచేస్తుందని భావించడమే. ఒక రాష్ట్రంలో గెలుపు సాధించాలంటే కొన్నేళ్ల పాటు అక్కడ బీజేపీ ఫోకస్ చేస్తుంది. అక్కడ ప్రత్యర్థులను తనకున్న బలంతో అణిచివేయడం ప్రారంభిస్తుంది. ముందు జనం మైండ్ సెట్ చేస్తుంది. తర్వాత ఎన్నికల సమయానికి తాను ఆధిపత్యాన్ని కొనసాగిస్తుంది. కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బలహీనం కావడంతో రాష్ట్రాల్లో కూడా బీజేపీ తమ రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనం నమ్మే పరిస్థితికి వచ్చింది. అందుకే ఇక దేశంలో ఇక ఏ పార్టీలూ మిగలవు. ఒకటే మిగిలే అవకాశాలున్నాయని విశ్లేషకులు సయితం అంటున్నారు. ఉన్న ప్రాంతీయ పార్టీలు బీజేపీ ముందు మోకరిల్లడం మినహా మరేమీ చేయలేని పరిస్థితి. అందుకే ఎన్నికల్లో ప్రత్యర్థులు గెలిస్తేనే జనం ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ వ్యతిరేకత, పాలనా అలసత్వం, బీజేపీ అలుపులేని పోరాటం ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించాయి.దశాబ్దానికి పైగా అధికారంలో ఉన్న తర్వాత, ప్రజల్లో ఆప్ మీద ఆకర్షణ తగ్గిపోయింది. ప్రత్యేకంగా మధ్య తరగతి వర్గాలలో అవినీతి వ్యతిరేక పోరాట యోధుడిగా కేజ్రీవాల్‌కున్న ప్రతిష్ఠ మసకబారింది. ఒకప్పుడు మధ్య తరగతి ప్రజల నాయకత్వంలో మొదలైన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో ఆయన చాంపియన్. అదే ఆయన స్థాపించిన పార్టీని పేదల్లోకి తీసుకెళ్లింది. అయితే పేదలు, కార్మిక వర్గం ఆయనను ఎప్పుడు వదిలేసిందో స్పష్టంగా తెలియదు.అవినీతి ఆరోపణలు, కీలక నేతలు జైలుకు వెళ్లడం, కేజ్రీవాల్ అరెస్ట్ లాంటివి ఆమ్ ఆద్మీ పార్టీ ప్రచారాన్ని దెబ్బ తీశాయి. ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా తర్వాత ఏర్పడిన శూన్యతను బీజేపీ చాలా త్వరగా తనకు అనుకూలంగా మలుచుకోగలిగింది.భారతీయ జనతాపార్టీకి ఉన్న విస్తృత వనరులు, ప్రభావ వంతమైన ఎన్నికల యంత్రాంగం, డబుల్ ఇంజిన్ అనే ప్రచారాస్త్రంలాంటివి దిల్లీ ప్రజలను ఆకర్షించాయి.బీజేపీకి ఇది చరిత్రాత్మక విజయం. 30 ఏళ్లలో బీజేపీ ఇన్ని సీట్లు సాధించడం ఇదే తొలిసారి. మార్పు అనే ఆ పార్టీ సందేశం ప్రజల్లో భావోద్వేగాన్ని రాజేసింది. బీజేపీకున్న రాజకీయ ఆర్థిక బలం ఈ భావోద్వేగానికి కలగలని విజయాన్ని తీసుకువచ్చింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 40 ఏళ్లు దేశంలో ఏకచత్రాధిపత్యం సాగించింది కాంగ్రెస్ పార్టీ. కేంద్రంలోనూ, రాష్ట్రాలోలనూ ఆ పార్టీనే అధికారంలో ఉండేది. అయితే ఎప్పుడూ కాంగ్రెస్ తమది డబుల్ ఇంజిన్ సర్కార్ అని చెప్పుకోలేదు. ఎందుకంటే అప్పుడు ప్రత్యర్థి పార్టీలు కూడా బలంగా లేవు. నాడు కాంగ్రెస్‌కు రాజకీయ, సామాజిక సమీకరణలు సహకరించాయి. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. బీజేపీ క్రమంగా పుంజుకుని.. కాషాయ భారతంగా మారిపోయింది. వరుసగా రాష్ట్రాలు బీజేపీ ఖాతాలో చేరుతున్నాయి.దేశంలో 28 రాష్ట్రాలు ఉన్నాయి. అందులో 20 రాష్ట్రాల్లో సొంతంగా లేదా మిత్ర పక్షాలతో కలిపి బీజేపీ అధికారంలో ఉంది. ఉత్తరాదితోపాటు పశ్చిమ, మధ్య భారత్‌లోని అనేక రాస్ట్రాల్లో అధికారంలోకి వచ్చింది. ఇక ఈశాన్య రాష్ట్రాల్లోనూ హవా చాటుకుంది. ఇక దక్షిణాన చూస్తే ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. తెలంగాణలో బలమైన ప్రతిపక్షంగా ఉంది. కర్ణాటకలో అధికాం చేపట్టింది. మరో చాన్స కోసం ఎదురు చూస్తోంది. కేరళ, తమిళనాడుమాత్రం బీజేపీకి చిక్కడం లేదు. ఇక విపక్షాలను చూస్తే కాంగ్రెస్ హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే అధికారంలో ఉంది. కేరళలో వామపక్ష పార్టీలు, తమిళనాడులో డీఎంకే, పశ్చిమబెంగాళ్‌లో తృణమూల్ కాంగ్రెస్, పంజాబ్లో ఆప్ అధికారంలో ఉన్నాయి. ఇక జమ్మూ కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ అధికారంలోకి వచ్చింది.

# జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రత పై క్రీడో స్కూల్ విద్యార్థినులకు అవగాహన సదస్సు :ఎంవిఐ, కె రవీంద్ర కుమార్



కర్నూలు, ఫిబ్రవరి 10(శ్రీచక్ర): కర్నూలు జిల్లా కర్నూలు మండలం బి తాండ్రపాడు గ్రామం లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో క్రీడో స్కూల్లో విద్యార్థినిలకు 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాలు 25వ రోజు కొనసాగుతున్నాయి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆదేశాల మేరకు నిర్వహించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె రవీంద్ర కుమార్ పర్యవేక్షణలో రోడ్డు భద్రత సదస్సు కొనసాగింది. క్రెడో స్కూల్ 8,9,10, తరగతి విద్యార్థినులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ బస్ డ్రైవర్లు, క్లీనర్లు మరియు విద్యార్థులు విద్యార్థినిలు, పాఠశాల సిబ్బంది హాజరయ్యారు. స్కూల్ పిల్లల బస్ డ్రైవర్ల క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు విద్యార్థులను ఇంటి నుండి పాఠశాలకు మరియు పాఠశాల నుండి నివాసానికి తీసుకెళ్లడానికి మరియు భద్రతను గూర్చి బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు ఎలా ఎక్కాలి ఎలా దిగాలని సూచనలు తెలియజేశారు. బస్సులో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలా ప్రాణాలను కాపాడుకోవాలని జాగ్రత్తలను పాటించడం నేర్పారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా, విద్యార్థులకు రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించరు. రవాణా కార్యాలయంలో ఆన్లైన్కు సంబంధించి 83 సేవలను అనగా వాహనాల ట్రాన్స్ఫర్ ఫిట్నెస్ సర్టిఫికెట్స్ రోడ్డు పర్మిట్ లైసెన్స్ సంబంధించి ఎల్ ఎల్ ఆర్ డ్రైవింగ్ లైసెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్స్ డూప్లికేట్ లైసెన్స్ ఇంటర్నేషనల్ లైసెన్స్ భారీ వాహనాల టాక్సెస్ తదితర సేవలను అందిస్తున్నట్లు ఆయన విద్యార్థులకు తెలిపారు, ఎల్ ఎల్ ఆర్ ఎలా తీసుకోవాలి ఎల్ ఎల్ ఆర్ పరీక్షకు వచ్చినప్పుడు పది నిమిషాలు కాలపరిమితి ఉంటుందని, 20 ప్రశ్నలు ఉంటావి, 12 ప్రశ్నలకు జవాబు మార్కులు రావాలన్నారు. ఎల్ ఎల్ ఆర్ గడువు ఆరు నెలల కాలపరిమితి ఉంటుందన్నారు. ఎల్ఎల్ఆర్ వచ్చినవారు 30 రోజుల తర్వాత పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్కు అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు. డ్రైవింగ్ పరీక్షలో వాహనం నడిపేటప్పుడు సిగ్నల్స్ ను గమనించి రెడ్ సిగ్నల్ పడినప్పుడు బండి నిలుపుకోవాలన్నారు ఎల్లో సిగ్నల్ పడినప్పుడు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలన్నారు. గ్రీన్ సిగ్నల్ పడినప్పుడు ముందుకు వెళ్లాలని విద్యార్థినులకు సూచించారు. రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు చిహ్నాల బోర్డులను చూపించి వాటి గురించి విద్యార్థులకు తెలియజేశారు. మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమన్నారు, వాహనదారులు మత్తు పదార్థాలు, మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు, ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎం బి సుధాకర్ రెడ్డి. నాగరాజు నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి. బాబు కిషోర్, గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్లు చలపతి, వి. విజయ భాస్కర్, మరియు హోమ్ గార్డు. క్రేడో స్కూల్ విద్యార్థులు, క్రేడో స్కూల్ బస్ డ్రైవర్లు క్లీనర్లు మరియు యజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

# చెట్నీహాళ్లిలో స్మశానవాటిక సమస్యను పరిష్కరించండి -జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం





మంత్రాలయం ఫిబ్రవరి10,(శ్రీచక్ర):మంత్రాలయం మండల పరిధిలోని చెట్నెహళ్ళిగ్రామంలోఉన్నస్మశానవాటిక సమస్యను పరిష్కరించాలని బిసి సామాజిక వర్గం నాయకులు చాపల నాగేష్, మేకల మల్లేష్ , మాజీ సర్పంచ్ వెంకటేష్ , సర్పంచ్ అంజినేయులు ఉప సర్పంచ్ వీరనాగప్పలు కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య కు మొరపెట్టుకున్నారు. సోమవారం కర్నూలు జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు సుమారు 100 మందితో మాకు న్యాయం కావాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 113 సర్వేలోని రస్తా పోరంబోకు భూమిలో గత ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇచ్చింది. అక్కడికి సమీపంలోనే శ్మశానం ఉందని, గ్రామంలో తరతరాలుగా ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు చేయడానికి వెళ్లినప్పుడల్లా దళితులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని వాపోయారు. ఈ సమస్యను త్వరగా పూర్తి పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెట్నెహళ్ళి గ్రామస్తులు ఉన్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలి - సిఐ రామానుజులు



మంత్రాలయం ఫిబ్రవరి 10,(శ్రీచక్ర) : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని మంత్రాలయం సిఐ రామానుజులు సూచించారు. సోమవారం ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడపరాదన్నారు. కార్ డ్రైవింగ్ చేసేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు.మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తాం హెచ్చరించారు. ఆటోలో పరిమితికి మించి జనాన్ని ఎక్కించకూడదు, ఎక్కించిన యెడల కేసులు నమోదు చేస్తాం. రాఘవేంద్రస్వామి దర్శనానికి కు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వాహనాలను నడపాలి.

# శ్రీ పరశురామ్ గోల్డ్ టేస్టింగ్ సెంటర్ ప్రారంభించిన టిజి వెంకటేష్.





కర్నూలు , ఫిబ్రవరి 10(శ్రీచక్ర) :కర్నూలు జిల్లా కేంద్రంలోని కొండారెడ్డి బురుజు వద్ద వేంకటేశ్వర కాంప్లెక్స్ నందు షాపు నెంబరు 18నందు శ్రీపరశురామ్‌గోల్డ్ టేస్టింగ్ సెంటర్ ను మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వేంకటేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా టీజీ వేంకటేష్ మాట్లాడుతూ, వ్యాపారులు తమ దుకాణాలను మంచిగా ఏర్పాటు చేసి ప్రజలకు బంగారం వెండిపై సంపూర్ణ అవగాహన కల్పించాలని యజమాని దనాజీ పరశురామ్ భవార్ కు తెలిపారు . ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగుడిసె శివన్న,టిడిపి ప్రముఖ నాయకురాలు విజయలక్ష్మి, అయ్యన్న యాదవ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి దేవేందర్, నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగశేషు, యాదవ్ శ్రీనివాసులు, యాదవ్ రాములు గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్ యాదవ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు



మంత్రాలయం, ఫిబ్రవరి 10, (శ్రీచక్ర) :మంత్రాలయం ఎస్సై శివాంజులను మంత్రాలయంటౌన్ ఇంచార్జ్‌వరదరాజులు , అశోక్ రెడ్డి, రాఘవేంద్రలుమర్యాదపూర్వకంగా సోమవారం సాయంత్రం కలిశారు. అనంతరం ఎస్ఐ కు శాలువా కప్పి , పూలమాలతో సత్కరించారు.మంత్రాలయంఅసాంఘిక కార్యకలాపాలు పరిరక్షిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీ తిమ్మప్ప , జడ్పీహెచ్ స్కూల్ చైర్మన్ నరసింహులు , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఐడీ అధికారుల ఎదుట గైర్హాజరైన రాంగోపాల్ వర్మ

## సినిమా ప్రమోషనల్ వల్ల రాలేకపోతున్నానని వివరణ



అమరావతి,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): గుంటూరు సీఐడీ అధికారుల ఎదుట విచారణకు డైరెక్టర్ రాంగోపాల్ వర్మ గైర్హాజరయ్యారు. సోమవారం విచారణకు రావాల్సిందిగా ఆర్జీవీకి సీఐడీ నోటీసులు ఇచ్చింది. అయితే తాను సినిమా ప్రమోషన్‌లో ఉన్నందున విచారణకు రాలేనని నిన్ననే సీఐడీకి సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో సోమవారం ఆర్జీవీ తరపున అతని న్యాయవాది నాని బాబు గుంటూరు సీఐడీ కార్యాలయానికి వచ్చారు. ఎనిమిది వారాల పాటు విచారణకు హాజరుకాలేరని.. ఎనిమిది వారాల పాటు సమయం ఇవ్వాలని లిఖిత పూర్వకంగా సీఐడీ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. అయితే ఈ నోటీసులపై సీఐడీ అధికారులు ఎలా స్పందిస్తారనే ఆసక్తి నెలకొంది. తమ మనోభావాలు దెబ్బతినేలా సినిమా ఉందని ఆర్జీవీపై ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రకాశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఆర్జీవీ విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు సీఐడీ కూడా ఆర్జీవీని విచారించాలని నిర్ణయించింది. అయితే సీఐడీ విచారణకు దర్శకుడు గైర్హాజరవడంతో తదుపరి కార్యచరణ ఎలా ఉండబోతుంది అనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. సోమవారం సీఐడీ అధికారులు విచారణ కోసం డైరెక్టర్ రాంగోపాల్ వర్మను గుంటూరు సీఐడీ కార్యాలయానికి రమ్మన్నారని.. విచారణ హాజరుకావడానికి కొంత టైం అడిగామమని న్యాయవాది నానిబాబు తెలిపారు. దానికి సంబంధించిన వినతి పత్రాన్ని అధికారులకు అందించామన్నారు. సీఐడీ విచారణకు హాజరుకావడానికి రాంగోపాల్ వర్మ 8 వారాలు టైం అడిగారని ఆర్జీవీ అడ్వకేట్ నానిబాబు వెల్లడించారు. కాగా.. ఇటీవల ఒంగోలు సీఐ ముందు ఆర్జీవీ విచారణకు హాజరైన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫోటోలు మార్ఫింగ్ చేసి రాంగోపాల్ వర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై గత ఏడాది నవంబర్ 10న వర్మపై మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నవంబర్ 19, 25 తేదీల్లో రెండు సార్లు నోటీసులు ఇచ్చినా ఆయన విచారణకు హాజరుకాలేదు. పోలీస్ విచారణకు హాజరుకాకుండా కొద్ది రోజులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉండేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందారు ఆర్జీవీ. ఈనెల 4న విచారణకు రావాలని పోలీసులు మరోసారి నోటీసులు ఇవ్వగా.. ఈనెల 7న విచారణకు హాజరయ్యారు

## కల్తీ నెయ్యిపై దూకుడు పెంచిన సీట్‌బృందం మరో కొందరి అరెస్టుకు రంగం సిద్ధం

అమరావతి,ఫిబ్రవరి10 తిరుమల లడ్డు తయారీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో సిట్ బృందం దూకుడు పెంచింది. మరికొందరు కీలక వ్యక్తుల ప్రమేయంపై సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ ఆరా తీస్తోంది. గత రాత్రి అరెస్ట్ చేసిన నలుగురు నిందితులను తమ కస్టడీకి ఇవ్వాలని తిరుపతి కోర్టులో సిట్ టీం పిటిషన్లు దాఖలు చేసింది. బోలె బాబా డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డెయిరీ సీఈఓ అపూర్వ విజయకాంత్ చావ్లా, ఏఆర్ డెయిరీ ఎండీరాజు రాజశేఖరన్‌లను సిట్ అరెస్ట్ చేసింది. ఈ నలుగురిని 10 రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ కోరింది. తదనంతర దర్యాప్తులో ఎటువంటి ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి అనే అంశంపై సీట్ బృందం సమావేశమైంది. దర్యాప్తులో కీలక ఆధారాలు లభించడంతో త్వరలో మరిన్ని అరెస్ట్‌లు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీబీఐ బాస్ అనుమతి తీసుకున్న వెంటనే రేపో మాపో మరికొంతమంది కీలక వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు.

శ్రీచక్ర

మంగళవారం 11 ఫిబ్రవరి 2025

## మొరాయించిన సర్వర్‌కు అధికారుల చొరవతో మోక్షం



కర్నూలు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలోని పన్ను వసూళ్ళ కేంద్రంలో సోమవారం గంటన్నర పాటు వెబ్సైట్ సర్వర్ మొరాయించింది. దీంతో పన్ను చెల్లింపుదార్లు క్యూలో నిరీక్షించారు. ఈ విషయాన్ని మేనేజర్ ఎన్.చిన్నరాముడు తెలుసుకుని అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ దృష్టికి తీసుకొళ్ళారు. వెంటనే రాష్ట్ర పురపాలక శాఖ టెక్నికల్ సిబ్బందితో మాట్లాడి సమస్య పరిష్కారించారు. అనంతరం పన్ను చెల్లింపుదార్ల వద్దకు మేనేజర్ సముదాయించారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 113 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని కర్నూలు కోర్టులో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి అనంతపురం కు చెందిన సాధిక్ వలి రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, విద్యానగర్ కు చెందిన సందీప్ చంద్రపాల్ ఫిర్యాదు చేశారు. నా కుమారుడు సురేష్ కి కెనడా లో సాఫ్ట్ వేర్ ఉద్యోగ రీత్యా పంపిస్తామని, ఫీజుల పేరుతో రూ. 1 లక్ష 6 వేలు కట్టించుకుని ఎగ్జామ్ పాస్ కావాలని చెప్పి, బెంగూళూరు లో టెస్ట్ రాసి పాస్ అయిన తర్వాత పంపిస్తామని చెప్పి ఢిల్లీ కి చెందిన ఆశా ఠాకూర్ డబ్బులు తీసుకొని మోసం చేసిందని చర్యలు తీసుకోవాలని కర్నూలు, వెంకటరమణ కాలనీకి చెందిన సుబ్రమణ్యం ఫిర్యాదు చేశారు. కుమారుడు ఇంట్లో అన్నం పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు, అశోక్ నగర్ కు చెందిన లక్ష్మీదేవి ఫిర్యాదు చేశారు. నా భర్త మధు ఆస్తి గొడవలు పడి నా 3 సంవత్సరాల కుమారుడిని తీసుకెళ్ళి పోయాడని నా బాబును ఇప్పించాలని కర్నూలు మండలం, ఉల్చాల గ్రామానికి చెందిన ప్రమీల ఫిర్యాదు చేశారు. నా బావ గార్లైన పెద్ద వెంకటస్వామి, నడిపి వెంకటస్వామి కలిసి మా పొలం ను ఆక్రమించుకున్నారని వెల్దుర్తి మండలం, అమకతాడు గ్రామానికి చెందిన మల్లమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సీఐ శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

### చిన్న తనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 10 (శ్రీ చక్ర ) : విద్యార్థులు చిన్న తనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మినిస్ట్రీ యూత్ అఫైర్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించినఅస్మిత రగ్బీ ఉమెన్స్ లీగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ అలవడడం, ఆత్మ విశ్వాసం, నాయకత్వ లక్షణాల వంటి సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఉమ్మడి నంద్యాల ఆర్జీఎం కళాశాలలో జరిగిన పోటీల్లో అన్ని ప్రభుత్వ ప్రైవేటు, కేజీబీవీ, ఇంజనీరింగ్ డిగ్రీ కళాశాల జట్లు పోటీపడ్డాయని ఇందులో పోటీ పడి కంబాలపాడు, దిన్నెదేవరపాడు, లక్ష్మాపురం, ఆళ్లగడ్డ ఏపీఎస్డబ్ల్యూఆర్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థినులు రూ.2 లక్షలు ప్రైజ్ మనీ గెలుచుకున్నారని కలెక్టర్ వారిని అభినందించి నగదు బహుమతులను విద్యార్థినులకు అందచేశారు. అనంతరం గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల కో-ఆర్డినేటర్ డా.శ్రీదేవి, డిఎస్డిఓ భూపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



# సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

**పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను చూడడం లో జాప్యం ఉండకూడదు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, ఫిబ్రవరి, 10 (శ్రీచక్ర): సిఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. సీఎం కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పత్తికొండ ఆర్డీఓకు సంబంధించి 17, సబ్ కలెక్టర్ ఆదోని కి సంబంధించి 16, కర్నూలు ఆర్డీఓకు సంబంధించి 12, డిఎస్ఓకు సంబంధించి 2, జిల్లా పురావస్తు అధికారి, కోఆపరేటివ్ అధికారి, జిల్లా రిజిస్ట్రార్, జిల్లా పౌర సరఫరాల అధికారి, హౌసింగ్ పిడి, వక్ఫ్ బోర్డుకు సంబంధించి ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే వీటిని





పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి లాగిన్ లను ఓపెన్ చేసి దరఖాస్తులను చూడడం లో జాప్యం చేసిన అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఎప్పటికప్పుడు లాగిన్ ను ఓపెన్ చేసి అర్జీలను చూడడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు..డిఎస్డిఓ, సి.బెలగల్ తహశీల్దార్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్, ఆలూరు, ఆస్పరి ఎంపిడిఓల లాగిన్ లలో వచ్చిన దరఖాస్తులను ఇంకా ఓపెన్ చేసి చూడలేదని, వెంటనే లాగిన్ లను ఓపెన్ చేసి చూసి అర్జీలను పరిష్కారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బికె.వెంకటేశ్వర్లు, కొండయ్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థిరమైన అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలది కీలకపాత్ర

**అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




కర్నూలు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర): స్థిరమైన అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఐక్యరాజ్యసమితి అధికారికంగా 2025 వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరం గా (ఐవైసి) సహకార సంస్థ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే నినాదంతో నెలవారీ లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఈ మేరకు జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కూడా ఐవైసీ స్టేట్ అపెక్స్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం స్థిరమైన అభివృద్ధిని నడిపించడంలో, గ్లోబల్ సవాళ్ళను పరిష్కరించడంలో సహకార సంఘాలు కీలకమైన పాత్రను పోషిస్తాయన్నారు. జనవరి మాసంలో సహకార విలువలను స్వీకరించే సంవత్సరంగా ప్రారంభిస్తూ అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. సహకార క్యాలెండర్ ప్రకారం నెలకు ఒక నినాదంతో అంతర్జాతీయ సహకార ముఖ్య అంశాలు, లక్ష్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, వాతావరణ చర్యలు, తదితర ఏడు సిద్ధాంతాలతో సత్వరమైన, సమ్మిళిత అభివృద్ధి, ఉత్పత్తులు, సేవల సమృద్ధిని సాధించడమే సహకార సంఘాల లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. సహకార శాఖ, చేనేత, మత్స్యశాఖ, గ్రామీణ అభివృద్ధి, సహకార బ్యాంకులు, తదితర శాఖలు నిర్దేశించిన విధంగా సహకార సంఘాల అభివృద్ధికి దోహదపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, డిసిఓ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు..

# చిన్నారుల ఆరోగ్య కరమైన భవిష్యత్తు కోసం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

**పౌష్టికాహార లోపం, రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర): చిన్నారుల ఆరోగ్య కరమైన భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లల్లో, బాల బాలికల్లో పౌష్టికాహార లోపం , రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగులను నివారించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తుందన్నారు.. నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రతి ఒకరు ఆల్బెండజోల్ మాత్రలను వేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు.... ఏదైనా కారణం చేత 10 వ తేదిన మాత్రలు అందని పిల్లలకు 17 వ తేదీన మాత్రలను అందచేస్తారని కలెక్టర్ తెలిపారు. నులిపురుగులు శరీరంలో ఉంటే రక్త హీనత కు గురి కావల్సి వస్తుందని, అందువల్ల విద్యార్థులందరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ముద్రించారని,






ప్రతి రోజు పాఠశాలలో ప్రార్థన చేసే సమయంలో వాటిని చదవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు . తెలిపారు.. భోజనం తినకముందు, తిన్న తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు.. అదే విధంగా గోళ్లను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పండ్లను శుభ్రమైన నీటితో కడిగి తినాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాల తన ఇంటి పక్కనే ఉందని, పాఠశాలలో ప్రతిరోజు ఉదయం ప్రార్థన నిర్వహించే సమయంలో కానీ, పాఠశాలకు వచ్చేటప్పుడు, తిరిగి వెళ్ళేటప్పుడు విద్యార్థులు చాలా క్రమశిక్షణతో క్యూ లైన్ లో వెళ్లడం గమనించడం జరిగిందని కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ నులిపురుగుల నివారణ పై ప్రశ్నలు వేసి, వారి సమాధానాల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.శాంతికళ, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, ఆర్ బీ ఎస్ కె పీడీ డాక్టర్ శైలేష్ కుమార్, వైద్యాధికారి మాధవి, హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..

# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

**అదనపు కమిషనర్ ఆర్.జి.వి కృష్ణ**



కర్నూలు, ఫిబ్రవరి, 10 (శ్రీచక్ర): నగరంలో వసతుల కల్పనకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 16 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, పాల్గొన్నారు. వచ్చిన అర్జీల్లో వీకర్ సెక్షన్ కాలనీలో సమీపంలోని దిలీప్ నగర్ నందు సిసి రహదారి నిర్మించాలని స్థానికులు జానకి రామిరెడ్డి, రమణ రెడ్డి, సంతోష్ కుమార్ తదితరులు విన్నవించారు. వెంకటనాయుడు కళ్యాణ మంటపం సమీపంలోని బాలాజీ నగర్ నందు రహదారులు, మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు చంద్రశేఖరయ్య, సత్యనారాయణ రెడ్డి కోరారు. 21వ వార్డు శ్రీలక్ష్మి నగర్ నందు మురుగు కాలువపై శాశ్వత నిర్మాణాలు వల్ల పూడికతీత పనులు చేపట్టక మురుగు నీరు ప్రవాహానికి ఆటంకంగా మారిందని స్థానికులు బి.శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. 105వ సచివాలయ పరిధిలో విజయలక్ష్మి నగర్ నందు మట్టి రహదారి అధ్వానంగా ఉందని, సిసి రహదారి నిర్మించాలని స్థానికులు ప్రవీణ్ భాను, నాగరాజు, రవి తదితరులు విన్నవించారు. 17వ వార్డు సప్తగిరి నగర్ నందు మురుగు కాలువ సక్రమంగా లేక, మురుగు నీరు రహదారిపైకి వస్తుందని, 20వ వార్డు కళావతి నగర్‌లోని వీధి దీపాలు వెలగటం లేదని సిపిఐ పార్టీ ప్రతినిధి పి.రామకృష్ణ రెడ్డి, స్థానికులు మహేష్, పవన్ తదితరులు విన్నవించారు. చిదంబరావు వీధి నందు రహదారి మధ్యన నిరుపయోగ బోరు పైపు వల్ల ప్రమాదకరం ఉందని, వెంటనే దానిని తొలగించాలని స్థానికుడు జి.పురుషోత్తం విన్నవించారు.

# ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి ..

## -అసిస్టెంట్ వెహికల్ ఇన్ స్పెక్టర్ ఏ తేజ





భీమవరం ఫిబ్రవరి 10( శ్రీ చక్ర ) విద్యార్థులందరూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు క్రమశిక్షణతో ఉండాలని, ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలని అసిస్టెంట్ వెహికల్ ఇన్ స్పెక్టర్ ఏ తేజ అన్నారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా సోమవారం భీమవరం పిఎస్ఎం హైస్కూల్లో విద్యార్థులకు రోడ్ సేఫ్టీ మీద అవగాహన సదస్సు నిర్వహించారు. తేజ మాట్లాడుతూ విద్యార్థులు 18 ఏళ్ల వయసు నిండకుండా మోటార్ వాహనాలు నడపవద్దని, నడిపిన ఎడల వారే కాకుండా వారి తల్లిదండ్రులు కూడా శిక్షార్హులు అవుతారని అన్నారు. రవాణా శాఖ వైద్యాధికారిణి డా హనుమ లక్ష్మి, ఆర్టీవో సిబ్బంది కోటి, హైస్కూల్ హెచ్ఎం వారణాసి రాధాకృష్ణ మాట్లాడుతూ స్కూల్ బస్ డ్రైవర్లు అందరూ వాహనం నడిపేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడవద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని సూచించి ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్సలపై వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించి రోడ్డు ప్రమాదాలు - భద్రత పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి 15వ తేదీన బహుమతులు అందజేస్తామని తెలిపారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం





భీమవరం ఫిబ్రవరి 10: ( శ్రీ చక్ర)రక్తదానం ప్రాణదానం తో సమానం అని ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. స్వర్గీయ సాగి రామకృష్ణంరాజు పేరిట నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో సుమారు 150 యూనిట్ల రక్తాన్ని ఏ ఎస్ ఎన్ రాజు చారిటబుల్ ట్రస్ట్ ,ధరణి బ్లడ్ బ్యాంక్ లు సేకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు మాట్లాడుతూ వివిధ సందర్భాల్లో పెద్ద ఎత్తున రక్తదానం చేసి తమ విద్యార్థులు ఎందరికో ప్రాణదానం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కే ఎన్ వి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఐటీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి రవి కిరణ్ వర్మ, వివిధ బ్రాంచులకు చెందిన అసిస్టెంట్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ అధ్యాపకులు విద్యార్థి కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

# అదనపు జిల్లా జడ్జి గా ఎమ్. శంకర్రావు.

## సాదరంగా స్వాగతం పలికిన న్యాయ వాదులు.

రామచంద్రపురం, ఫిబ్రవరి 10(శ్రీచక్ర).రామచంద్రపురం 13 వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి గా ఎమ్. శంకర్రావు నియమితు లయ్యారు. ఈమేరకు సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా బాధ్యతలు తీసుకున్న గౌరవ ఎడిజె శంకర్రావు ని న్యాయవాదులు పరిచయం చేసుకున్నారు. ఎడిజే ఈ సందర్భంగా మాట్లాడుతూ బార్ అండ్ బెంచ్ మధ్య సత్ సంబంధాలు కలిగి వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. నాగేశ్వరరావు నాయక్, ఎడిషనల్ పి.పి. ఎం.వి. ఎస్. ఎస్. ప్రకాష్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామ తులసి, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, సాయిప్రసాద్ వాడ్రేవు, ఉపాధ్యక్షులు డి.ఎస్.ఎస్. శర్మ, పలివెల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి చిన్నం వీర్రెడ్డి, మహిళా న్యాయవాదుల ప్రతినిధి కె. సత్యవాణి, జూనియర్స్ ప్రతినిధి పిల్లా పృథ్వీ, తదితర సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

## లూథరన్ హైస్కూల్ విద్యార్థులకు కంచాలు, గ్లాసులు అందజేత





భీమవరం ఫిబ్రవరి 10( శ్రీ చక్ర ) ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిలో అందరూ భాగస్వాములు కావాలని, ప్రతిఒక్కరూ స్టీల్ గ్లాస్ లు, ప్లేట్స్ మాత్రమే వాడాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ రీజనల్ మేనేజర్లు వెంకన్న బాబు, రామకృష్ణ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో భీమవరం లూథరన్ హైస్కూల్లోని 120 మంది విద్యార్థులకు దాతల సహకారంతో 120 స్టీల్ గ్లాస్, 120 కంచాలను అందించారు. వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం జిల్లాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని,10 రోజులుగా పట్టణంలో ప్లాస్టిక్ నిషేదం జరుగుతుందని, ప్రజల్లో కూడా మార్పు రావాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు. పట్టణానికి చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారులు కోటిపల్లి సాయి పార్థసారథి సహకారంతో 120 స్టీల్ గ్లాస్, 120 కంచాలను అందించామని అన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ ఎం మణి రాజు, పిఈటి ప్రసున్న, కొడపల్లి నాగరాజు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం కొరకు బస్సులను పునర్ధించాలి

## ఉదయాన్నే గూడూరు రైల్వే స్టేషన్ చేరుకునే విధంగా బస్సును సిద్ధం చేయాలి

## ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డిని కోరిన బిజెపి నాయకులు పనబాక,దువ్వూరు



కోట ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) : ప్రజల సౌకర్యార్థం కొరకు బస్సులను పునర్ధించాలని బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పనబాక.కోటేశ్వర రావు,బీజేపీ జిల్లా కోర్ కమిటీ సభ్యులు దువ్వూరు.గిరిధర్ రెడ్డి లు అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి.సురేష్ రెడ్డిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక. కోటేశ్వరరావు,జిల్లా కోర్ కమిటీ సభ్యులు దువ్వూరు.గిరిధర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి ప్రజల సౌకర్యార్థం కొరకు బస్సులను పునర్ధించాలని వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం పనబాక.కోటేశ్వరరావు మాట్లాడుతూ బస్సుల విషయంపై ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి.సురేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించి కోట నుండి గూడూరు కి బస్సును ఉదయం 5:30 గంటలకు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా గూడూరు ఆర్టీసీ పరిధిలో ఉన్న పల్లె వెలుగు బస్సులన్నీ గూడూరు టు కోట,నాయుడుపేట టు కోట బస్సులు శిథిలావ్యవస్థలో చేరుకున్నాయని,వాటి స్థానంలో కొత్త బస్సులను ప్రవేశపెట్టి సామాన్య మానవులకు ఆటంకాలు తలెత్తకుండా ఉండాలని తెలిపారు.అదేవిధంగా ప్రతిరోజు కోట,వాకాడు,చిట్టమూరు మండలాల నుండి ప్రయాణికులు ఆఫీసు,హాస్పిటల్స్ కు తెల్లవారుజామున బయలుదేరి ఉదయం 6 గంటలకు గూడూరు రైల్వే స్టేషన్ కు చేరుకుని గూడూరు నుంచి విజయవాడ,గూడూరు నుంచి చెన్నై వెళ్ళుచున్నారని,వీరందరికీ ఆ సమయంలో ఆర్టిసి బస్సు లేక ప్రైవేటు వాహనములలో అధిక మొత్తాలను చెల్లించి నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు.అందు నిమిత్తము కోట, వాకాడు నుండి తెల్లవారుజామున బయలుదేరి సుమారు ఉదయం 5:30 గంటలకు గూడూరు రైల్వే స్టేషన్ కు బస్సులు నడిపించాలని ఆర్టీసీ ఆర్ఎమ్ ను కోరామని గుర్తు చేశారు.గతంలో నెల్లూరు నుండి అల్లంపాడు ఎక్స్ప్రెస్ బస్సు ఉదయం ఐదు గంటలకు తిరిగి 9:30 గంటలకు మరలా సాయంత్రం 6 గంటలకు రాత్రి నైట్ హాల్ట్ బస్సు సౌకర్యం ఉండేదని,ప్రస్తుతము దాన్ని రద్దు చేసినందువల్ల మండల ప్రజలు,తిమ్మనాయుడు పాలెం, వంజివాక, మొలగనూరు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు.ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎమ్ సన్నపురెడ్డి. సురేష్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి ఆయా బస్సులను యధావిధిగా నడిపే విధంగా పునర్ధించాలని తెలిపారు. అంతేకాకుండా రాత్రి గూడూరు రైల్వే స్టేషన్ నుంచి 11 గంటలకు కోట,వాకాడుకు బస్సును నడిపి ఈ ప్రాంత ప్రజల కోరికను తీరుస్తూ వారి అసౌకర్యాలను తొలగించాలని ఆర్ ఎమ్ కు క్షుణ్ణంగా వివరించారు.

# టెక్నాలజీ తో నే ఇన్నోవేషన్ సాధ్యం!





భీమవరం ఫిబ్రవరి 10: ( శ్రీ చక్ర)టెక్నాలజీ అధ్యయనంతోని ఇన్నోవేషన్స్ సాధ్యమవుతాయని ప్రముఖ సాఫ్ట్వేర్ శిక్షణా సంస్థ బ్రెయినో విజన్ సొల్యూషన్స్ హైదరాబాద్ ఎంటర్ప్రెన్యూర్ వి సాయి పవన్ అన్నారు. కళాశాల ఐటీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న డెవాప్స్ వర్క్ షాప్ ను అయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఐటీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి. రవి కిరణ్ వర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బ్రెయినో విజన్ ఎంటర్ప్రెన్యూర్ పవన్ సాయి వి మాట్లాడుతూ టెక్నికల్ స్టూడెంట్ కెరీర్ గ్రోత్ పెంచుకోవాలంటే టెక్నాలజికల్ ఏఫ్సెన్సిని బాగా వృద్ధి చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణం రాజు మాట్లాడుతూ తమ కళాశాలలో మూడో సంవత్సరం నుండి విద్యార్థులకు నూతన టెక్నాలజీని అందించటమే కాకుండా వాటిపై హేక్తాన్స్ కూడా నిర్వహించడం వలన తమ విజ్ఞానాన్ని మరింతగా పెంపొందించుకునేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఐటి విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ హేమలత మాట్లాడుతూ మూడు రోజుల వర్క్ షాప్ అనంతరం 24 హావర్స్ హేక్తాన్ నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిఎస్ఐ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఐటి ప్రొఫెసర్ డాక్టర్ కే కిషోర్ రాజు తదితరులు కూడా పాల్గొన్నారు.

# గ్రేడ్ 2 వీఆర్వోలకు డి డి ఓ గా తాసిల్దారే ఉండాలి....!



కార్యదర్శులు కారణంగా పలు చోట్ల వివాదాలు.కాజులూరు తాసిల్దార్ ఠాగూర్ కు వినతిపత్రం అందుచేత.కాజులూరు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) గ్రామ సచివాలయంలో ఇప్పటి వరకూ పనిచేస్తున్న గ్రేడ్ 2 విఆర్వోలను డి డి ఓ గా మండల తాసిల్దార్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కాజులూరు మండల తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ ఠాగూర్ కు మండల విఆర్వోలు సంఘం ఆధ్వర్యంలో ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు సోమవారంరాష్ట్ర సంఘం పిలుపుమేరకు కాజులూరు మండల కమిటి వినతిపత్రం అందజేసిన అనంతరం స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగామండల అధ్యక్షులు మాచవరపు ఈశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో గ్రామ సచివాలయం నందు పనిచేయుచున్న గ్రామసచివాలయ ఉద్యోగులను మూడు కేటగిరులుగా గత ప్రభుత్వంలో విభజించుటజరిగిందని ఆలోచన శాస్త్రీయమైనదైనా సచివాలయం ఉద్యోగులను, టెక్నికల్ అసిస్టెంట్ లుగా గ్రామ రెవెన్యూ అధికారులను, ఏఎన్ఎంలు ,గ్రామ సర్వేయరు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, హార్ట్ కల్చర్అసిస్టెంట్, వెటనరీ అసిస్టెంట్ ,ఎనర్జీ అసిస్టెంట్ లను నిర్ధారించడం పట్ల సంతోషించతగ్గ విషయమైనప్పటికీగ్రామ రెవెన్యూ అధికారులలో గ్రేడు 2 లకు గ్రామపంచాయితి కార్యదర్శులు డిడిఓలు గా ఉండటంత ప్రభుత్వం నిర్దేశించిన పనుల విషయంలో గ్రామ రెవెన్యూ అధికారులకు, పంచాయితి కార్యదర్శలకు చమపలు చోట్ల చాలా సందర్భాల్లో పలు వివాదలు జరుగుచున్నాయని ఈవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళేందుకుఒక వినతిపత్రం అందజేశామన్నారు.గ్రామ రెవెన్యూ అధికారులు అందరికి గ్రేడులను తొలగించి, అందరికి డిడిఓ గా స్థానిక తహసిల్దారు ఉండేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం లో కోరడమైనదని ఆయన ఈసందర్భంగా తెలిపారు.

# విద్యార్థులకు నులుపురుగు మందులు పంపిణీ....!



రామచంద్రపురం ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా రామచంద్రపురం మండలం వెల్ల గ్రామ హై స్కూల్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని డాక్టర్ వి వి లక్ష్మి ప్రసన్న విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలు బ్రింగించారు. నులిపురుగుల వలన పిల్లలలో రక్తహీనత, ఆకలి ముందగించడం, కడుపునొప్పి వస్తుందని, వీటికి నివారణకు ఈ మాత్రలను అంగన్వాడి సెంటర్లలోనూ స్కూళ్లలోనూ కళాశాలలోనూ 1-19 సంవత్సరముల వయసుగల పిల్లలకు మ్రింగిస్తున్నామని తెలిపారు . జి కమల్ శేషు డివిజనల్ సూపర్వైజర్ మాట్లాడుతూ ద్రాక్షారామ పిహెచ్సి పరిధిలో 7813 పిల్లలకు గాను7489 పిల్లలకు మ్రింగించి 95%, వెల్ల పీహెచ్సీ పరిధిలో 2744 పిల్లలకు గాను 2596 పిల్లలకు మ్రింగించి 94% నమోదు జరిగిందని తెలిపారు. మిగిలిన పిల్లలకు ఈనెల 17వ తారీఖున మాప్అప్ గా అందిస్తామని తెలిపారు. రామచంద్రపురం పట్టణంలో 98% పిల్లలకు మ్రింగించారని తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి వీరభద్ర రాజు , సూపర్వైజర్ లు కే శ్రీనివాస్, డి రాజేశ్వరి , హెల్త్ అసిస్టెంట్ రవికుమార్ ఏఎన్ఎం విజయ్ కుమారి , ఉపాధ్యాయులు , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై బీసీవై పార్టీ పోరాటం....!

## రామచంద్రపురం నియోజకవర్గ ఇన్చార్జి బర్ల

## నియోజకవర్గ యాదవ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

## అధ్యక్షులుగా దాసరి శ్రీనినాసరావు.ఉపాఅధ్యక్షులుగా కానుబోయిన వీరబాబు





రామచంద్రపురం ఫిబ్రవరి 10 (శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రజా వ్యతిరేక సమస్యలపై నిత్యం పోరాటం చేయనున్నట్టు రామచంద్రపురం నియోజకవర్గ బీసీవై పార్టీ ఇంచార్జి బర్ల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన నియోజకవర్గం యాదవ సంఘ నూతన కార్యవర్గం ఏర్పాటు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక మీదట తమ పార్టీ తరపున ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజావ్యతిరేక సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై పోరాటం చేయనున్నట్లు తెలిపారు.అలాగే విద్య, ఉద్యోగ ,వ్యాపార, రాజకీయ, పరంగా యాదవ కులానికి చెందిన ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఇన్చార్జి బర్ల శ్రీనివాస్ యాదవ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. శ్రీకృష్ణ యాదవ్ సంగం నూతన కార్యవర్గం ఏకగ్రీవం. రామచంద్రపురం నియోజవర్గంలో శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం రామచంద్రపురం సూర్యాపేట నందు నియోజకవర్గ సమావేశం ఏర్పాటు చేసారు . ఈసందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఇక్కడకు హాజరైన సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .అదేవిధంగా మండల వారి కమిటీలు సైతం ఏర్పాటు చేయటం జరిగింది. రామచంద్రపురం నియోజవర్గం శ్రీకృష్ణ యాదవ్ సంఘం నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా దానరి శ్రీనివానరావు (రామచంద్రపురం) ఉపాధ్యక్షులుగా కానుబోన వీరబాబు (ఎర్ర పోతవరం) కార్యదర్శి గా ఆవల శీను. (ఆర్యవటం) జాయింట్ సెక్రటరీగా ఆమజాల శ్రీనివాస్ రావు (రామచంద్రపురం ) ట్రెజర్ గా గోవాల మణికంఠ (గొల్లపాలెం) కార్యవర్గ సభ్యులుగా మల్లిపూడి రామకృష్ణ ,(రామచంద్రపురం):పీతల శబరినాథ్ , (రామచంద్రపురం):వంటపాటి శివాజీ (కాజులూరు) మందాల వెంకటరమణా ( గొల్లపాలెం) కానువేను శ్రీనివాసరావు (అంజూరు)పోలోతు శ్రీనివాసరావు (గంగవరం) ఎన్నుకున్నారు .కాగా రామచంద్రపురం నియోజవర్గం ప్రెసిడెంట్ గా ఎన్నికైన దాసరి శ్రీనివాసరావు ఈసంధర్భంగా మాట్లాడుతూ మన మందరం ఐక్యతతో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని తెలియజే సారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఇన్చార్జ్ బర్ల శ్రీనివాస్ యాదవ్ శుభాకాంక్షలు తెలుపి అభినందించారు . ఈకార్యక్రమంలో హైకోర్టు అద్వకేట్ ఉప్పల ప్రవీణ్ ,మచర్ల వీర్రాజు, గోళ్ల శ్రీనివాసరావు, మట్టా సత్యనారాయణ, శివరామకృష్ణ , నూని రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు -శారీర ఆరోగ్యానికి దోహదం...!

## హసన్ బాధ సర్పంచ్ సతీష్ రావు.







రామచంద్రపురం, ఫిబ్రవరి 10(శ్రీచక్ర)క్రీడలు శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని ,ఆసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అన్నారు. ఈ మేరకు రామచంద్రపురం మండలం హసన్ బాధ గ్రామంలో జై భీమ్ ఫ్రెండ్స్ సర్కిల్ హసన్ బాద వారి ఆద్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు . అనంతరం కొంతసేపు క్రీడాకారులతో మ్యాచ్ ను సతీష్ రావు ఆడారు.విజేతలకు బహుమతులు సతీష్ రావు చేతులమీదుగా అందజేశారు. ఫిబ్రవరి 14 వరకూ ఈ టోర్నమెంట్ కొనసాగనున్నట్లు నిర్వాహకులు ఈసందర్భంగా తెలియజేసారు.

# కొండకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చిన పెద్ద కడుబూరు రెవెన్యూ అధికారులు,

**కొండలో పత్తి మిరప పంట వేసినట్లు ధృవీకరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు అక్రమ పట్టాదారు పాసుపుస్తకంతో,10 లక్షలుప్రభుత్వ సొమ్ము దిగిమింగుతున్న వైనం,**



ఎమ్మిగనూరు, పెద్దకడబూరు,ఫిబ్రవరి, 10 (శ్రీ చక్ర):- పెద్దకడూరు మండల పరిధిలోనే అక్రమంగా సాగు చేసిన బాధ్యులపై విచారించి చర్యలు తీసుకోవాలని పట్టాలను రద్దుపరిచి పొందిన ప్రభుత్వ సొమ్మును రికవరీ చేసి, కేసు నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ ఫిర్యాదు చేసిన ఈఖీఎ జిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్న స్పష్టం చేశారు. భూమి లేకున్న,కొండకు పట్టాదారు పాసుపుస్తకములు, సృష్టించి కొని ప్రభుత్వ సొమ్ము దిగమింగుతున్న, వ్యక్తులపై,చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి శిక్షించాలని, సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ఫోరం ఫర్,ఆర్టిఐ, జిల్లా కార్యదర్శి జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య మేడమ్ కు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామ రెవెన్యూ పరిధి లో సర్వే నెంబర్ 603/o1 నందు, 103.89( ఎ..సెంట్లు) పెద్దకొండ కలదు. సదరు కొండకు మా గ్రామం నివాసి అయిన సిపిఎం పార్టీ రైతు సంఘం జిల్లా నాయకులని, చెప్పుకుంటున్న, కమ్మరి పరమేష్ అను వ్యక్తి గత 15 సంవత్సరాల క్రితం తన పలుకుబడితో, రెవెన్యూ అధికారులు అండతో తన కుమారుడైన కమ్మరి శ్రీనివాసులు పేరు మీదగా సర్వే నెంబర్ 603/o1నందు 2-00 ఎకరాలు, ఖాతా నెంబర్ 612 ఆధార్ నెంబర్597654544899. తన కుమార్తె అయిన కమ్మరి ధనలక్ష్మి పేరు మీదగా సర్వేనెంబర్ 603,/o1నందు 2-00,ఎకరాలు,ఖాతా నెంబర్593ఆధార్ నెం, 488682566717 అక్రమ పట్టాదారు పాసుపుస్తకాలు పొంది ఏకంగా ప్రభుత్వ వ్యవసాయ పథకాలైన రైతు భరోసా, పి.ఎం.కిసాన్,సబ్సిడీ ఎరువులు,విత్తనాలు,పంట నష్టపరిహారం, క్రాప్ లోన్స్,అలాగే సదరు కుండలోనే కమ్మరి శ్రీనివాసులు,కమ్మరి ధనలక్ష్మి, పత్తి.మిరప. పంటలు వేసినట్లు మండల గ్రామ వ్యవసాయ అధికారులు ధ్రువీకరిస్తూ ఇప్పటివరకు సుమారుగా 10 లక్షల రూపాయలు పైగా అక్రమంగా ప్రభుత్వం నుండి లబ్ధి పొందుటకు సహకరిస్తున్నారు. కావున జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్ అయిన తమరు ఈ విషయంపై దృష్టి సారించి సర్వేనెంబర్ 603 /o1 నందుగల కొండకు అక్రమ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చిన మండల రెవెన్యూ అధికారులపై,మరియు కొండలో మిరప. పత్తి.పంట వేసినట్లు క్రాప్ నమోదు చేసి ధృవీకరించి రైతు భరోసా, పిఎం కిసాన్, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, పంట నష్టపరిహారం, క్రాప్ లోన్స్, అందుటకు కారకలవుతున్న మండల వ్యవసాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకొనగలరని, భూమి లేకున్న కొండకు పట్టాదారు పాసుపుస్తకాలు పొంది సబ్సిడీ ప్రభుత్వ సబ్సిడీ 10 లక్షల రూపాయలు పైగా అక్రమంగా పొందిన కమ్మరి పరమేష్ కొడుకు కుమార్తె కమ్మరి శ్రీనివాసులు కమ్మరి ధనలక్ష్మి పై చీటింగ్ కేసు నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకం రద్దు పరచుటకు చర్యలు తీసుకొని గలరని కలెక్టర్ మేడమ్ గారికి విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర అంధుల ఉద్యోగ సంఘాల మహా సభకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మల్లెలల్బ్రెడ్ రాజు,

ఎమ్మిగనూరు,ఫిబ్రవరి, 10( శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలో జిల్లా అంధుల జేఏసీ నాయకులు మారెప్ప, వీరేష్ మీడియా ముఖంగా మాట్లాడుతూ మొన్న శనివారం విజయవాడలోని “బసవపున్నయ్య ఆడిటోరియం” లో జరిగిన రాష్ట్ర “అంధుల ఉద్యోగ సంఘాల మహా సభ” ను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక వేత్త, రాష్ట్ర “దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘాల గౌరవాధ్యక్షులు, మల్లేల గ్రూపు అధినేత శ్రీల్బ్రెడ్ రాజు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారని, ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంధుల సంకల్ప బలం ముందు సకలాంగులు సాటి కారు అని, ముఖ్యంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల దివ్యాంగులు మూడు రూపాయల పెన్షన్ నుంచి ఆరు వేల రూపాయలు పెన్షన్ పొందుతున్నారంటే అది గత ఎన్నికలకు ముందు దివ్యాంగులందరిని క్రోడీకరించి చేపట్టిన “దివ్యాంగుల పోరు బాట యాత్ర” మరియు “దివ్యాంగుల సింహ గర్జన” తదితర ఉద్యమాల రూపంలో నేడు సాధించిన ఫలితాలని పేర్కొన్నారని, అదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా దివ్యాంగుల సామాజిక సంక్షేమాభివృద్ధి సాధన కోసం చేపట్టబోయే ఎటువంటి కార్యక్రమాలకైనా ముందుంటామని తెలిపారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న






పలువురు వక్తలు మాట్లాడుతూ సామాజిక వేత్త మల్లేలల్బ్రెడ్ రాజు గారు దివ్యాంగుల సంక్షేమ సాధికారత కోసం సంబంధించినటువంటి చేపడుతున్నటువంటి శ్రద్ధ హర్షంచదగ్గ విషయం అని తెలియజేస్తూ, ఆయన ను ఘనంగా సన్మానించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘాల సమాఖ్య ముఖ్య నాయకులు హజరు అయ్యారని తెలిపారు

# వాలిడేషన్ వాణిజ్యీకరణ వంటి దశల ద్వారా ఆలోచనలను వాస్తవ ప్రపంచ అనువర్తనాలుగా మారుస్తుంది.-ప్రొఫెసర్ పవన్ కుమార్



భీమవరం ఫిబ్రవరి 10 (శ్రీ చక్ర)స్థానిక డి.ఎన్.ఆర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఈసిఈ డీపార్ట్మెంట్ ఆధ్వర్యంలో “ ప్రాసెస్ అఫ్ ఇన్నోవేషన్ డెవలప్మెంట్, టెక్నాలజీ రెడీనెస్ లెవెల్, కమర్సిలీజషన్ అఫ్ ల్యాబ్ టెక్నాలజీస్ అండ్ టెక్నాలజీ-ట్రాన్స్ఫర్ ” అనే అంశంపై సోమవారం ఎక్సపర్ట్ లెక్చర్ డి.ఎన్.ఆర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పాలకవర్గ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) ప్రారంభించారు.ఈ ఎక్సపర్ట్ లెక్చర్ బోధించడానికి అసిస్టెంట్ ప్రొఫెసర్ పవన్ కుమార్ కూరెళ్ల ఎస్. ఆర్.కె. ఆర్. ఇంజనీరింగ్ కాలేజీ, మాట్లాడుతూ ప్రస్తుతం ఇన్నోవేషన్ అభివృద్ధి ఆలోచనలను వాస్తవ ప్రపంచ అనువర్తనాలుగా మార్చడానికి కాన్సెప్ట్ అభివృద్ధి, వాలిడేషన్ వాణిజ్యీకరణ వంటి దశల ద్వారా జరుగుతుందని తెలిపారు. సాంకేతిక సంసిద్ధత స్థాయిలు ప్రాథమిక పరిశోధన నుంచి పూర్తి మోహరింపు వరకు పరిపక్వతను కొలుస్తాయి.ల్యాబ్ టెక్నాలజీలు ఐపీ ప్రొటెక్షన్, ఫండింగ్, మార్కెట్ వాలిడేషన్ మరియు స్కేలింగ్ ద్వారా వాణిజ్యీకరించబడతాయి. అని ఆయన తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో డా. ఎస్.రవి చంద్ ఐ.ఐ.సి. కన్వీనర్, డి.ఎన్.ఆర్.సెట్, ప్రొఫెసర్ ఇన్ ఈ.సి.ఈ. డిపార్ట్మెంట్ మాట్లాడుతూ ఇన్నోవేషన్ డెవలప్మెంట్ ద్వారా కాన్సెప్ట్ డెవలప్మెంట్, ప్రోటోటైపింగ్, వాలిడేషన్ వాణిజ్యీకరణ వంటి దశల ద్వారా ఆలోచనలను వాస్తవ ప్రపంచ అనువర్తనాలుగా మారుస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. అంజన కుమార్ మాట్లాడుతూ, ఇన్నోవేషన్ డెవలప్మెంట్ ఆలోచనలను ప్రస్తుతం ఉన్న అప్లికేషన్లను మార్చి కొత్త విషయాలను అభివృద్ధి చేస్తుందని, తద్వారా సమాజానికి, దేశ అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈసీఈ డిపార్ట్మెంట్ ఇన్చార్జ్ కె. శేఖర్ బాబు మాట్లాడుతూ, ఇన్నోవేషన్ డెవలప్మెంట్లో ఐడియా జనరేషన్, ఫీజిబిలిటీ అనాలిసిస్, ప్రోటోటైపింగ్ ఒ వాలిడేషన్, స్కేలింగ్ ఒ మాన్యుఫ్యాక్చరింగ్ కమర్షియలైజేషన్ వివరించారు. ఇది సమస్యను గుర్తించడం, సాధ్యాసాధ్యాలను పరీక్షించడం, ప్రోటోటైప్ల ద్వారా శుద్ధి చేయడం, స్కేలబిలిటీని నిర్ధారించడం మరియు ఐపీ రక్షణ మరియు నిధులతో మార్కెట్లో ప్రారంభించడం ద్వారా ప్రారంభమవుతుంది.ఈ కార్యక్రమం లో ఈఈఈ డిపార్ట్మెంట్ హెడ్ డా. కే.బి.వీ.ఎస్.ఆర్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇది సమస్యను గుర్తించడం, సాధ్యాసాధ్యాలను పరీక్షించడం, ప్రోటోటైప్ల ద్వారా శుద్ధి చేయడం, స్కేలబిలిటీని నిర్ధారించడం ఐపీ రక్షణ మరియు నిధులతో మార్కెట్లో ప్రారంభించడం ద్వారా ప్రారంభమవుతుంది. అని విద్యార్థులకు తెలియజేసారు. ఈ ఒక రోజు ఎక్సపర్ట్ లెక్చర్ లో అధ్యాపకులు , విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు .

# పేకాట శిబిరం పై దాడి ఐదుగురుపై కేసు నమోదు....!

## గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్.



కాజులూరు, ఫిబ్రవరి 10( శ్రీచక్ర) గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న శిబిరంపై గొల్లపాలెం పోలీసులు దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు సోమ వారం గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్ కుమార్ మండల కేంద్రమైన కాజులూరు గ్రామంలో పేకాటఆడుతున్నారన్న సమాచారం తన సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న శిబిరంపై దాడి చేశారు . ఈ దాడిలో 5 గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని 11,500 రూపాయలు నగదు సీజ్ చేసారు . దీంతో దాడిలో అదుపులో తీసుకున్న ఐదుగురుపై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై మోహన్ కుమార్ తెలియజేశారు . ఈ దాడిలో గొల్లపాలెం స్టేషన్ సిబ్బంది పిసి శేఖర్, హెచ్ సి లు శేషు, నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఈవ్ టీజింగ్ కి దూరంగా ఉండాలి -ఎస్ఐ శివాంజులు



మంత్రాలయం , ఫిబ్రవరి 10,(శ్రీచక్ర) : ఈవ్ టిజింగ్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని మంత్రాలయం ఎస్ఐ శివాంజులు సూచించారు. సోమవారం మండల కేంద్రమైన మంత్రాలయం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలు పై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించరాదన్నారు. ద్విచక్ర వాహనాల నడిపేటప్పుడు తప్పనిసరి హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ , లెక్చరర్ విద్యార్థులు పాల్గొన్నారు.


# డి.ఎన్.ఆర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ల ఆద్వర్యములో ఆల్బెన్డజోల్ మందులు పంపిణీ




భీమవరం ఫిబ్రవరి 10( శ్రీచక్ర) డి.ఎన్.ఆర్. కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆల్బెన్డజోల్ మందులను ఎన్. ఎస్. ఎస్. యూనిట్ల ఆద్వర్యములో విధ్యార్ధులకు సోమవారం పంపిణీ చేయడం జరిగినదని ప్రిన్సిపాల్ జి. మోజెస్ తెలిపారు. ఆల్బెన్డజోల్ మందుల ఉపయోగాలను విధ్యార్ధులకు వివరించారు. అనంతరం కళాశాలలో 19 సంవత్సరముల కంటే తక్కువ వయస్సున్న విధ్యార్ధులకు ఈ మందులను ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ప్రతీ తరగతి గదికి వెళ్లి పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో ఎన్.ఎస్.ఎస్ అధికారులైన కె. సోమయ్య ఎస్. అనిల్ దేవ్ వాలంటీర్లు పాల్గొన్నారు. వీరిని కళాశాల పాలకవర్గ అధ్యక్షులు జి. వి. నరసింహరాజు , కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ జి. సత్యనారాయణ రాజు(బాబు) , కళాశాల ఉపాధ్యక్షులు జి. పాండురంగ రాజు పరిపాలనాధికారి పి. రామకృష్ణం రాజు అభినందించారు.

# ఒత్తిడి అదిగమిస్తే పరీక్షల్లో విజయం తథ్యం ..

## విద్యార్థులకు ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు




కోట ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) : ఒత్తిడిని అధిగమించి పరీక్షలను బాగా రాయాలని ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సోమవారం ఢిల్లీ సుందర్ నర్సరీలో ప్రధాని మోదీ పరీక్షా పే చర్చా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ నేపథ్యంలో కోట మండలంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి దారా.మస్తానయ్య ఆధ్వర్యంలో మండలంలోని కోట జడ్పీహెచ్ఎస్,జడ్పీ జి హెచ్ ఎస్, నెల్లూరు పల్లి కొత్తపాలెం జడ్పీహెచ్ఎస్ లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థుల సమక్షంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి మోడీ చే నిర్వహించిన పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది.సరైన పోషకాహారం,సరైన నిద్ర కూడా ముఖ్యమని మోడీ విద్యార్థులకు వీసి ద్వారా తెలిపారు.వైఫల్యాలు నుంచి పాఠాలు నేర్చుకోవాలి అన్నారు.అంతేకాకుండా స్థానిక మండల విద్యాశాఖ అధికారి దారా.మస్తానయ్య ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు,విద్యార్థులకు “ పరీక్షా పే చర్చా “పైన పలు సూచనలు,సలహాలను అందజేశారు.ప్రతి విద్యార్థి పరీక్షల ముందు భయాందోళనకు గురికాకుండా ఒత్తిడిని తట్టుకునే శక్తి సామర్థ్యాన్ని పెంచుకునే విధంగా పరీక్షలు కు సంసిద్ధత (రెడీనెస్ )కావాలన్నారు.ఈ కార్యక్రమంలో పల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## 3వ వన్డే థీమ్ ఇదే.. జైషా కీలక వ్యాఖ్యలు




ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడో వన్డే జరగనుంది. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) చైర్మన్ జై షా కీలక ప్రకటన చేశారు. "అవయవ దానం, ప్రాణాలను కాపాడండి" అనే థీమ్‌తో మూడో వన్డేను జరపించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మ్యాచ్ ద్వారా అవయవ దాన అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం క్రికెట్ వేదికను ఉపయోగించి అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు అవయువ దానం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించి, ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రజలంతా ప్రతిజ్ఞ చేసేలా ప్రోత్సహించాలని ఈ మేరకు పిలుపునిచ్చాడు.భారతదేశంలో అవయవ దానం ఒక కీలకమైన వైద్య అవసరంగా మారింది. వేలాది మంది రోగులు ప్రాణాలను రక్షించేందుకు అవయవాల మార్పిడి కోసం ఎదురు చూస్తున్నారు. వైద్య శాస్త్రంలో పురోగతి ఉన్నప్పటికీ, మరణానంతరం అవయవాలను దానం చేయాలనే అవగాహన, సంసిద్ధత తక్కువగానే ఉంది. నరేంద్ర మోడీ స్టేడియంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం, అవయవ దానం ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఈ అంతరాన్ని తగ్గించడానికి ప్రణాళికలు వేస్తోంది."ప్రజలను ఏకం చేసే శక్తి క్రీడలకు ఉంది. అందుకు ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లో జరగబోయే మూడో వన్డే సందర్భంగా 'అవయవాలను దానం చేయండి, ప్రాణాలను కాపాడండి అనే అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించడం మాకు గర్వకారణం. అవయవ దానం విషయంలో ముందడుగు వేయాలని.. ప్రజలను చైతన్యపరచాలని రెండో వన్డేలో ఇంగ్లాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి, సిరీస్‌ను 2-0తో భారత జట్టు కైవసం చేసుకుంది. భారత కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీతో తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. 305 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రోహిత్ 90 బంతుల్లో 12 బౌండరీలు, 7 సిక్సర్లతో 119 పరుగులు చేసి ఆతిథ్య జట్టును సునాయాస విజయానికి నడిపించాడు. శుభ్‌మాన్ గిల్ 60 పరుగులు చేయగా, అక్షర్ పటేల్ 41× పరుగులు చేసి 33 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది.

## బిగ్ షాక్ – ఛాంపియన్స్ ట్రోఫీకి స్టార్ ఆల్ రౌండర్ దూరం

టీమిండియాపై వరుస ఓటములతో.. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే మూడు వన్డేల సిరీస్‌ను చేజార్చుకుంది ఇంగ్లాండ్. తాజాగా జరిగిన రెండో వన్డేలో 4 వికెట్ల తేడాతో భారత్ పై ఓడిపోయి సిరీస్ ను కోల్పోయింది. అయితే సిరీస్ కోల్పోయిన బాధలో ఉన్న ఇంగ్లాండ్ కు తాజాగా మరో భారీ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ జాకబ్ బెథెల్ గాయపడ్డాడు. దీంతో ఇప్పటికే రెండో వన్డేకు దూరమైన అతడు.. ఇప్పుడు మూడో వన్డే మ్యాచ్ తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. ఈ విషయాన్ని కెప్టెన్ జోస్ బట్లర్ తెలిపాడు. "ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి జాకబ్ బెథెల్ గాయపడ్డాడు. ఇది అతడికి నిజంగా బాధ కలిగించే విషయం. ఎదురు దెబ్బ లాంటిది. అతడు గొప్ప ఆటగాడు. గాయం వల్ల అతడు ఆటకు దూరమవ్వడం బాధకరమైన విషయం " అని పేర్కొన్నాడు. కాగా, తొడకండరాల గాయంతో జాకబ్ భాదపడుతున్నట్లు సమాచారం అందింది.రోహిత్ ఆగయా.. జాకబ్.. నాగ్‌పూర్ వేదికగా టీమిండియాతో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు ఓడిపోయినప్పటికి అతడు మంచి ప్రదర్శనే చేశాడు. బ్యాట్ తో పాటు బౌలింగ్ లోనూ పర్వాలేదనిపించాడు. 64 బంతులు ఎదుర్కొన్న అతడు 3 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 51 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో మూడు ఓవర్లు వేసి, 18 పరుగులు ఇచ్చి ఓ వికెట్ పడగొట్టాడు.పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరి 19 నుంచి ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభం కానుంది. ఈ ఐసీసీ మెగా టోర్నీలో ఇంగ్లాండ్ జట్టు తమ తొలి మ్యాచ్ ను ఫిబ్రవరి 22న ఆస్ట్రేలియాతో పోటీ పడనుంది. అనంతరం ఫిబ్రవరి 26న అఫ్గానిస్థాన్‌తో పోటీపడనుంది. ఆ తర్వాత మార్చి 1న దక్షిణాఫ్రికాతో ఢీ కొననుంది. ఇకపోతే ఫిబ్రవరి 12లోగా.. ఇప్పటికే ప్రకటించిన జట్లలో మార్పులు చేసుకునేందుకు టోర్నీలో పాల్గొనే దేశాలకు అవకాశం ఉంది.




## జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్ లో జే ఎస్ కే ఎస్ విద్యార్థిని విద్యార్థుల హవా

**బ్లాక్ బెల్ట్ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్షిప్ విజేత ఎం ముక్తిశ్రీ**

రామగుండం:నర్సంపేట లోని ఎం. ఏ. ఆర్ గార్డెన్స్ లో షటోకాన్ జపాన్ కరాటే డు ఇండియా హంబ్ నేషనల్ ఇన్విటేషన్ కరాటే 2024 -25 ఈ టోర్నమెంట్ లో పలు రాష్ట్రాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేకమైన ప్రతిభ కనబరిచి కటాస్ మరియు కుమితి విభాగం లో బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు.

బ్లాక్ బెల్ట్ కటాస్ విభాగం లో
హేమలత మహజి బంగారు పతకం
స్నేహ సుల్తానా బంగారు పతకం
ఎం ముక్తిశ్రీ బంగారు పతకం
బ్లాక్ బెల్ట్ కుమితి విభాగంలో
హేమలత మహజి, బంగారు పతకం
ఎం ముక్తిశ్రీ బంగారు పతకం
సునీహసుల్తానా వెండి పతకం
కలర్ బెల్ట్స్ కటాస్ విభాగంలో
పి రోహన్ వెండి పతకం
డి అక్షిత్ రెడ్డి వెండి పతకం
ఐ శివాన్ష్ బంగారు పతకం
కే కార్తిక వెండి పతకం
డి శ్రీ వర్షిని వెండి బతకం
ఎం కార్తికేయన్ బంగారు పతకం
పి మోహిత్. బంగారు పతకం
కీర్తి మహాజీ వెండి పతకం
సిహెచ్ అశ్విన్ వెండి పతకం
ఏ మనస్విని వెండి పతకం
సంయుక్త వెండి పతకం
టి పవన్ కుమార్. వెండి పతకం
రిషి వరుణ్ కె వెండి పతకం
ఎండి సుహాన్ వెండి పతకం
పి శ్రీ రాజ్ వెండి పతకం
కలర్ బెల్స్ కుమితి విభాగములో
పి రోహన్ వెండి పతకం
కీర్తి మహజి బంగారు పతకం
ఎం కార్తికేయన్ వెండి పతకం
సంయుక్త బంగారు పతకం
ఏ మనస్విని బంగారు పతకం

ఈ ఇన్విటేషన్ నేషనల్ కరాటే టోర్నమెంట్ లో పతకాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మరియు కోచ్ కరాటే శ్రీనివాస్ ను జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, జపాన్ షిటోరియో కరాటే స్కూల్ సెక్రెటరీ ఎం రమేష్, సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పటేల్, నిదిష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, శుభశ్రీ, అభిజ్ఞ,స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ రాజ్, స్పందన క్లబ్ సెక్రటరీ వీరవిహార్ మరియు చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## 'మా ఆంధ్ర అమ్మాయి బంగారం' - నేషనల్ గేమ్స్‌లో జ్యోతికి హ్యాట్రిక్ గోల్డ్

ఉత్తరాఖండ్ వేదికగా ప్రతిష్టాత్మకంగా 38వ జాతీయ క్రీడలు కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ఈ నేషనల్ గేమ్స్ తెలుగు అథ్లెట్ల జోరు కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల ఖాతాల్లో వరుసగా పతకాలు వచ్చి చేరుతున్నాయి. తాజాగా ఈ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి యర్రాజి జ్యోతి హ్యాట్రిక్ స్వర్ణాన్ని అందుకుంది. వరుసగా మూడోసారి మహిళల 110 మీటర్ల హర్డిల్స్‌లో గోల్డ్ మెడల్ ను ముద్దాడింది. తాజా క్రీడల్లో జ్యోతి పరుగును 13.10 సెకన్లలో పూర్తి చేసి తొలి స్థానంలో నిలిచింది. అంతకుముందు 2022 గుజరాత్, 2023 గోవా జాతీయ క్రీడల్లోనూ ఈ విభాగంలోనే పసిడి పతకాలను సాధించింది జ్యోతి.

## బ్యాటింగ్‌లోనే కాదు భయ్యో.. ఆ విషయంలోనూ కింగ్ కోహ్లీకి సాటి లేదుగా..!



విరాట్ కోహ్లీ అద్భుతమైన బ్యాట్స్‌మన్ అని అందరికీ తెలిసిందే. అతను సాధించిన పరుగుల లెక్కే దానికి నిదర్శనం. దీనితో పాటు, కింగ్ కోహ్లీ అద్భుతమైన ఫీల్డర్ కూడా. ఇప్పుడు, విరాట్ కోహ్లీ ఫీల్డింగ్ ద్వారా కొత్త రికార్డు వైపు అడుగు వేశాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డేలో విరాట్ కోహ్లీ రెండు క్యాచ్‌లు పట్టాడు. ఈ క్యాచ్‌లతో, అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక క్యాచ్‌లు తీసుకున్న ఫీల్డర్ల జాబితాలో అతను 6వ స్థానానికి ఎదిగాడు. విశేషమేమిటంటే అతను ఆస్ట్రేలియాకు చెందిన స్టీవ్ స్మిత్‌ను అధిగమించాడు.స్టీవ్ స్మిత్ ఆస్ట్రేలియా తరపున 348 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. 453 ఇన్నింగ్స్‌లలో ఫీల్డింగ్ చేశాడు. ఈ సమయంలో అతను మొత్తం 327 క్యాచ్‌లు పట్టాడు. విరాట్ కోహ్లీ ఇప్పుడు స్మిత్‌ను అధిగమించి ఆరో స్థానానికి చేరుకున్నాడు.విరాట్ కోహ్లీ ఇప్పటివరకు భారతదేశం తరపున 544 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో, అతను 653 ఇన్నింగ్స్‌లలో ఫీల్డింగ్ చేశాడు. మొత్తం 329 క్యాచ్‌లు తీసుకున్నాడు. దీనితో, అతను భారతదేశం తరపున అత్యధిక క్యాచ్‌లు పట్టిన 2వ ఆటగాడిగా నిలిచాడు.ఈ జాబితాలో రాహుల్ ద్రవిడ్ అగ్రస్థానంలో ఉన్నాడు. ద్రవిడ్ టీం ఇండియా తరపున 509 మ్యాచ్‌లు ఆడాడు. 571 ఇన్నింగ్స్‌లలో ఫీల్డింగ్ చేశాడు. ఈ సమయంలో, అతను 334 క్యాచ్‌లు పట్టి భారతదేశంలో అత్యంత విజయవంతమైన ఫీల్డర్ అయ్యాడు.రాహుల్ ద్రవిడ్ పేరిట ఉన్న ఈ గొప్ప రికార్డును బద్దలు కొట్టడానికి విరాట్ కోహ్లీకి కేవలం 6 క్యాచ్‌లు మాత్రమే అవసరం. అందువల్ల, రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీలో కింగ్ కోహ్లీ ఈ రికార్డును సాధించడం కోసం మనం ఎదురుచూడవచ్చు.క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన ప్రపంచ రికార్డు శ్రీలంక ఆటగాడు మహేల జయవర్ధనే పేరిట ఉంది. జయవర్ధనే అంతర్జాతీయ క్రికెట్‌లో 652 మ్యాచ్‌లు ఆడాడు. 768 ఇన్నింగ్స్‌లలో ఫీల్డింగ్ చేశాడు. ఈ సమయంలో, అతను మొత్తం 440 క్యాచ్‌లు పట్టడం ద్వారా ప్రపంచ రికార్డు సృష్టించాడు.

## రోహిత్ సెంచరీతో ప్రశ్నార్థకంగా ముగ్గురు భారత ఆటగాళ్ల భవిష్యత్.. ఇకపై నో ఛాన్స్?




రోహిత్ శర్మ ఇంత అద్భుతంగా పునరాగమనం చేస్తాడని ఎవరూ ఊహించలేదు. గత రెండు నెలలుగా పరుగుల కోసం తపిస్తున్న భారత కెప్టెన్, ఆదివారం కటక్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. రోహిత్ శర్మ దూకుడుగా బ్యాటింగ్ చేయడంతో బ్రిటిష్ ప్లేయర్లు కూడా ఆశ్చర్యపోయారు. దీంతో భారత జట్టు ఏకపక్ష విజయం సాధించింది. 90 బంతుల్లో 119 పరుగులు, 12 ఫోర్లు, 7 సిక్సర్లు బాదిన ఈ ప్రదర్శన టీం ఇండియాకు అతిపెద్ద శుభవార్త. కానీ, ముగ్గురు టీమిండియా ఆటగాళ్లకు డేంజర్ బెల్స్ మెగాయి. వారెవరో ఓసారి చూద్దాం..

1. సాయి సుదర్శన్..2023లో అంతర్జాతీయంగా అరంగేట్రం చేయనున్న సాయి సుదర్శన్‌ను లాంగ్ రన్నర్‌గా పరిగణించారు. దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే ఫార్మాట్‌లో అరంగేట్రం చేసిన తర్వాత, అతను తన బ్యాట్ గర్జనతో దీనిని నిరూపించాడు. తొలి మ్యాచ్‌లోనే అతను 43 బంతుల్లో 55 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత రెండో వన్డేలో అతను 83 బంతుల్లో 62 పరుగులు చేసి రాణించాడు. టీం ఇండియా రెండు మ్యాచ్‌లను గెలిచింది. ఈ ప్రదర్శన తర్వాత, సుదర్శన్‌కు ఇప్పుడు స్థిరమైన అవకాశాలు లభిస్తాయని భావించారు. కానీ, అది జరగలేదు. తదుపరి సిరీస్ శ్రీలంకతో జరిగింది. అక్కడ సీనియర్ ఆటగాళ్లందరూ తిరిగి వచ్చారు.

2. రజత్ పాటిదార్..సాయి సుదర్శన్ అరంగేట్రం చేసిన సిరీస్‌లోనే రజత్ పాటిదార్ అరంగేట్రం చేశాడు. అయితే, అతనికి ఒకే ఒక వాఆఎలో అవకాశం లభించింది. ఇందులో అతను 22 పరుగులు చేశాడు. ఆ తర్వాత అతను మళ్లీ ఎప్పుడూ వన్డేల్లో ఆడలేదు. కానీ, అతనికి ఖచ్చితంగా టెస్టుల్లో అవకాశాలు వచ్చాయి. ఇంగ్లాండ్‌తో జరిగిన 6 ఇన్నింగ్స్‌లలో అతను కేవలం 63 పరుగులు మాత్రమే చేశాడు. అప్పటి నుంచి, రజత్ నిరంతరం విస్మరించబడ్డాడు. దేశీయ క్రికెట్‌లో అతని ఇన్నింగ్స్ కూడా తిరిగి రావడానికి సరిపోవు. మరోవైపు, ఇప్పుడు రోహిత్ శర్మ సెంచరీ చేసిన తర్వాత, రజత్‌ను విస్మరించడం గురించి ఎవరూ మాట్లాడటం లేదు.

3. యశస్వి జైస్వాల్..రోహిత్ శర్మ స్థానంలో చేరేందుకు సిద్ధమైన ఆటగాడు యశస్వి జైస్వాల్. గత ఒక సంవత్సరం పాటు, అతను టెస్ట్, టీ20 మ్యాచ్‌లలో రాణిస్తున్నాడు. కానీ, ఇప్పటివరకు అతను ఒకే ఒక వన్డే మ్యాచ్ ఆడి 14 పరుగులు చేసి నిరాశపరిచాడు. అతను ఛాంపియన్స్ ట్రోఫీ 2025 15 మంది సభ్యుల జట్టులో ఎంపికయ్యాడు. అతనికి ఓపెనింగ్ బాధ్యత కూడా ఇచ్చే అవకాశం ఉంది. కానీ, ఇప్పుడు రోహిత్ శర్మ సెంచరీ, శుభ్‌మాన్ గిల్ 2 అర్ధ సెంచరీలతో, యశస్వి తన వంతు కోసం చాలా కాలం వేచి ఉండాల్సి ఉంటుందని స్పష్టమైంది.

## ఏందిరా ఈ విధ్వంసం.. అరంగేట్ర మ్యాచ్ లోనే బాఉ ప్లేయర్ వరల్డ్ రికార్డ్

తాజాగా తన అరంగేట్ర వన్డే మ్యాచ్ లోనే ప్రపంచ రికార్డును నెలకొల్పాడు ఓ క్రికెటర్. అరంగేట్రంలోనే 150 పరుగులు చేసిన తొలి ఆటగాడిగా ఘనత సాధించాడు. పాకిస్థాన్ వేదికగా న్యూజిలాండ్, సౌతాఫ్రికా, పాక్ మధ్య ముక్కోణపు వన్డే సిరీస్ ఈ అరుదైన రికార్డుకు వేదికైంది.ఈ ముక్కోణపు సిరీస్‌లో భాగంగా తాజాగా లాహోర్ గడాఫీ స్టేడియం వేదికగా న్యూజిలాండ్, సౌతాఫ్రికా తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌తో సౌతాఫ్రికా బ్యాటర్ 26 ఏళ్ల మాథ్యూ బ్రీట్జ్‌కే అరంగేట్రం చేశాడు. అలా అరంగేట్రం చేసిన అతడు వచ్చీ రాగానే.. తన తొలి మ్యాచ్‌లోనే అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. 148 బంతులు ఎదుర్కొన్న అతడు ఏకంగా 11 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 150 పరుగులు సాధించాడు. తద్వారా ఓ ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.వన్డేల్లో అరంగేట్ర మ్యాచ్ లోనే 150 పరుగులు సాధించిన తొలి ప్లేయర్ గా వరల్డ్ రికార్డు క్రియేట్ చేశాడు బ్రీట్జ్. గతంలో వన్డేల్లో అరంగేట్ర మ్యాచ్ లోనే అత్యధిక స్కోరు సాధించిన రికార్డు డెస్మండ్ హేన్స్ పేరిట ఉంది. అతడు 1978లో ఆస్ట్రేలియాపై 148 పరుగులు చేసింది.కాగా, ఐపీఎల్ 2025 సీజన్‌లో బ్రీట్జ్‌కేను లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టు కొనుగోలు చేసింది. రూ.75 లక్షలకు సొంతం చేసుకుంది. దీంతో ఇప్పుడు అతడు ఐపీఎల్ 2025 సీజన్ లో కీలకంగా వ్యవహరిస్తాడని లఖ్ నవూ అభిమానులు ఆశిస్తున్నారు.

# టీలో యాలకులు కలిపి తీసుకుంటున్నారా? ఒక్కసారి ఇవి తెలుసుకోండి!



యాలకులను ఆహారంలో జోడించడం వల్ల రుచినే కాదు సువాసనను అందిస్తుంది. భారతీయ వంటకాల్లో వీటి ప్రాధాన్యత ఎక్కువ. ఈ మసాల దినుసును బిర్యానీ, కూరలు, టీ, పానీయాల వరకు అన్నింటిలో ఉపయోగిస్తారు. ముఖ్యంగాటీలో యాలకులు వేసి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. యాలకులు సువాసన, రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: యాలకులు జీర్ణ వ్యవస్థకు చాలా మంచివి. ఇవి జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరచడానికి సహాయపడతాయి, దీని వలన ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ , మలబద్ధకం వంటి సమస్యలను నివారించడానికి యాలకులు సహాయపడతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాలకులలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి శరీరానికి హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి . వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. గుండె ఆరోగ్యానికి మంచిది: యాలకులు గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి రక్తపోటును తగ్గించడానికి , కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడానికి సహాయపడతాయి. యాలకులు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ఒత్తిడిని తగ్గిస్తుంది: యాలకుల సువాసన చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇది ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. యాలకులు మెదడును శాంతపరచడానికి , మానసిక స్థితిని మెరుగుపరచడానికి కూడా సహాయపడతాయి.వీర్యంతో సౌందర్యం... సెలబ్రిటీల బ్యూటీ రహస్యం! “ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: యాలకులు నోటి ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి నోటి దుర్వాసనను నివారించడానికి , చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. యాలకులు దంతాల పురుగును నివారించడంలో కూడా సహాయపడతాయి. శ్వాసకోశ సమస్యలను నివారిస్తుంది: యాలకులు శ్వాసకోశ సమస్యలను నివారించడంలో కూడా సహాయపడతాయి. ఇవి దగ్గు, జలుబు , ఉబ్బసం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. చర్మ ఆరోగ్యానికి మంచిది: యాలకులు చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి చర్మాన్ని తేమగా ఉంచడానికి , చర్మంపై మొటిమలను నివారించడానికి సహాయపడతాయి. యాలకులు చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి. “డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం.. రైస్‌కు బదులు దీనిని తీసుకుంటే రెట్టింపు ప్రయోజనం!'' జుట్టు ఆరోగ్యానికి మంచిది: యాలకులు జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. యాలకులు జుట్టును బలపరుస్తాయి, జుట్టుకు మెరుపును ఇస్తాయి. టీలో యాలకులు వేసి తీసుకోవడం వల్ల ఈ ప్రయోజనాలన్నీ పొందవచ్చు. యాలకులు ఆరోగ్యానికి చాలా మంచివి మరియు వీటిని ప్రతిరోజు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు.

# డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం.. రైస్‌కు బదులు దీనిని తీసుకుంటే రెట్టింపు ప్రయోజనం!



జొన్న సంగటి అనేది దక్షిణ భారతదేశంలో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ప్రధాన ఆహారంగా ఉపయోగించే ఒక సంప్రదాయ వంటకం. పూర్వం కాలం నుంచి మన పెద్దలు దీనినే ఎక్కువగా తినేవారు. దీనిని రోజూ తీసుకోవడం వల్ల పరిపుష్టిగా ఉండేవారు. జొన్న సంగటిని జొన్న పిండితో తయారు చేస్తారు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ప్రతిరోజూ జొన్న సంగటి తినడం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు చూద్దాం. పోషక విలువలు జొన్న సంగటిలో అనేక పోషక పదార్థాలు ఉంటాయి, అవి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. జొన్నలలో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, కాల్షియం, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావలసిన శక్తిని అందిస్తాయి. అనేక ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. వైసీపీలోకి రోజా ప్రత్యర్థి – మారుతున్న లెక్కలు..!! జీర్ణక్రియకు మంచిది జొన్న సంగటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు చాలా మంచిది. ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది . మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. ఇది పేగుల కదలికను సులభతరం చేస్తుంది . జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. బరువు నియంత్రణకు సహాయపడుతుంది జొన్న సంగటిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి . ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు నియంత్రణకు చాలా సహాయపడుతుంది. ఫైబర్ కడుపు నిండినట్లు అనిపించేలా చేస్తుంది, దీని వలన ఆహారం ఎక్కువగా తినాలనే కోరిక తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది జొన్న సంగటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా మంచిది. జొన్నలు రక్తంలో చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తాయి, దీని వలన చక్కెర స్థాయి అకస్మాత్తుగా పెరగదు. “వీర్యంతో సౌందర్యం... సెలబ్రిటీల బ్యూటీ రహస్యం! “ గుండె ఆరోగ్యానికి మంచిది జొన్న సంగటిలో ఫైబర్ , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది , యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఎముకలను బలపరుస్తుంది జొన్న సంగటిలో కాల్షియం , ఫాస్ఫరస్ పుష్కలంగా ఉంటాయి, ఇవి ఎముకలను బలపరుస్తాయి. ఇది ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడుతుంది. బోలు ఎముకల వ్యాధిని నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది జొన్న సంగటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇది శరీరాన్ని వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది‘కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!” చర్మ ఆరోగ్యానికి మంచిది జొన్న సంగటిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి చర్మ ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. జుట్టు ఆరోగ్యానికి మంచిది జొన్న సంగటిలో ఐరన్ , జింక్ పుష్కలంగా ఉంటాయి, ఇవి జుట్టు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి మరియు జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. అంతే కాకుండా జొన్న సంగటి శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. కండరాలను బలపరుస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జొన్న సంగటిని ప్రతిరోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇది ఒక సంపూర్ణ ఆహారం, ఇది ఆరోగ్యకరమైన జీవనశైలికి చాలా ముఖ్యమైనది.

# పాలు నల్లగా ఇచ్చే జంతువు ఏదో తెలుసా..?

క్షీరదాల ద్వారా ఉత్పత్తి చేయబడే ఒక పోషకమైన ద్రవమే పాలు. ఇది నీరు, చక్కెర, కొవ్వు, ప్రోటీన్ మరియు ఖనిజాలతో సహా అనేక రకాల పోషకాలను కలిగి ఉంటుంది. పాలు సాధారణంగా తెలుపు రంగులో ఉంటాయి, అయినప్పటికీ ఇది ఉత్పత్తి చేసే జంతువు యొక్క జాతిని మరియు ఆహారాన్ని బట్టి మారవచ్చు.అయితే పాలు నల్లగా ఇచ్చే జంతువు ఒకటి ఉందని చాలామందికి తెలియదు. పాలు నల్లగా ఇచ్చే జంతువు ఖడ్గమృగం.దాని పాలు నల్లుపు రంగులో ఉంటాయి. ఖడ్గమృగం పాలు నల్లగా ఉండటానికి గల ప్రధాన కారణం వాటిలో ఉండే అధిక మొత్తంలో ఐరన్. ఖడ్గమృగాల ఆహారంలో ఐరన్ ఎక్కువగా ఉండటం వల్ల, వారి పాలలో కూడా ఐరన్ శాతం పెరుగుతుంది. ఈ ఐరన్ పాలలోని ప్రోటీన్లతో కలిసి నల్లటి రంగును ఇస్తుంది.ఖడ్గమృగం పాలలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. డామినేట్ చేసిన ఏకైక హీరో ఆవు పాలు, గేదె పాలలో కొవ్వు ఎక్కువగా ఉండటం వల్ల అవి తెలుపు రంగులో ఉంటాయి.ఖడ్గమృగం పాలు నీలం రంగులో కూడా ఉంటాయి. ఇది కాంతిని పరావర్తనం చేసే విధానంపై ఆధారపడి ఉంటుంది.ఖడ్గమృగం పాలు మానవులకు అంతగా ఉపయోగపడవు. ఎందుకంటే వాటిలో పోషకాలు తక్కువగా ఉంటాయి.ఖడ్గమృగం పాలు చాలా అరుదుగా లభిస్తాయి. ఎందుకంటే ఖడ్గమృగాలు అంతరించిపోతున్న జంతువులు మరియు వాటిని సంరక్షించడం చాలా ముఖ్యం.

# కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!



సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు. అన్ని ఇంద్రియాలలోకి కళ్ళు చాలా ముఖ్యమైనవి. మనకు చూపు సరిగా ఉంటేనే ఏ పనైనా చేయగలుగుతాం. అటువంటి కళ్ళ విషయంలో ఎప్పుడూ నిర్లక్ష్యంగా ఉండడం మంచిది కాదు. కళ్ళ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే ఒక్కోసారి చూపుకే ప్రమాదం వస్తుంది. చాలామందికి ఒక్కోసారి చూపు మసక మసకగా కనిపిస్తూ ఉంటుంది. అందుకు ఎన్నో కారణాలు ఉంటాయి. కళ్ళు మసకబారటం వెనుక కారణాలు చూపు మసక సమస్య ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. అసలు ఎందుకు కళ్ళు మసకబారతాయి అంటే.. అనేక కారణాలతో కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. కళ్ళల్లో శుక్లాలు ఉన్నా, గ్లోకోమా వంటి సమస్యలతో బాధపడుతున్న, మయోపియా, హైపర్ మెట్రోపియా వంటి కంటి సమస్యల వల్ల కళ్ళు మసకబారుతాయి. అంతేకాదు డయాబెటిస్ బాధితులకు కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. డయాబెటిస్ కంటిలోని రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల కూడా చూపు మసకబారుతుంది. సాయి పల్లవిని డామినేట్ చేసిన ఏకైక హీరో మందులు, ఈ లోపాలతోనూ కళ్ళు మసకబారే సమస్య అంతేకాదు అధిక రక్తపోటు కంటినరాలను దెబ్బతీస్తుంది. దీని వల్ల కూడా చూపు మసకబారుతుంది. ఇక మనం ఉపయోగించే కొన్ని రకాల మందులు కళ్ళు మసకగా కనిపించేలా చేస్తాయి. ఈ సమయంలో వెంటనే డాక్టర్ ను సంప్రదిస్తే మంచిది. అంతేకాదు విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఈ వంటి కొన్ని విటమిన్ల లోపం వల్ల కూడా కళ్ళు మసక బారుతాయి. కంటి చూపు తగ్గటం వెనుక ఈ సమస్యలు కొంతమంది శరీరంలో నీటి శాతం తగ్గడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి. అందుకే నీళ్లు ఎక్కువగా తాగాలి. కళ్ళ చూపు మందగించటం వెనుక ఇంకా ఎన్నో కారణాలు ఉంటాయి. చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతూ ఉంటారు. తగినంత నిద్ర లేకపోవడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి. స్ట్రోక్ తోనూ కంటి చూపు మందగింపు అందుకే ఎనిమిది గంటలు నిద్రపోవాలని వైద్యులు సూచిస్తారు. ఎవరికైనా స్ట్రోక్ వస్తే కూడా చూపు మసకబారుతుంది స్ట్రోక్ కంటికి రక్తాన్ని సరఫరా చేసే నరాలను దెబ్బతీస్తుంది దీనివల్ల చూపు మసకబారుతుంది ఈ సమస్య ఉంటే వెంటనే వైద్యులను సంప్రదిస్తే మంచి ఫలితం ఉంటుంది.

# పొన్నగంటి కూర తింటున్నారా.. ? అయితే జరిగేది ఇదే..!


పొన్నగంటి కూర అనేది అమరాంథేసి కుటుంబానికి చెందిన ఒక ఆకుకూర. ఇది మంచి పోషక విలువలు గలిగిన ఆకుకూర. దీనిని పప్పులో వేయడం కన్నా వట్టిదే వేయించి తింటే చాలా రుచికరంగా వుంటుంది. ఇది అతి సులభంగా, అతి తొందరగా అభివృద్ధి చెందే ఆకు కూర.పొన్నగంటి కూర ఆకులు ఏడాది పొడవునా లభిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారు ఈ ఆకు కూరను తరచూ తింటే మంచిది. ఇందులో కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పొన్నగంటి కూరలో ఉండే ఆరోగ్య ప్రయోజనాలు పొన్నగంటి కూరలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి.పొన్నగంటి ఆకుల్లోని నూనె పదార్థాలు అధిక రక్తపోటును తగ్గించి, గుండె సమస్యలను అదుపులో ఉంచుతాయి. ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ చేరకుండా కూడా కాపాడుతుంది. పొన్నగంటి కూర జీర్ణక్రియను



మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. పొన్నగంటి కూరలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది.47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ ఇది కంటి చూపును మెరుగుపరచడానికి సహాయపడుతుంది.పొన్నగంటి కూర చర్మానికి కూడా మంచిది. ఇది చర్మాన్ని తేమగా ఉంచడానికి మరియు చర్మ సంబంధిత సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. పొన్నగంటి కూరలో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పొన్నగంటి కూరలో కాల్షియం, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి మరియు రక్తహీనతను నివారించడానికి సహాయపడతాయి.పొన్నగంటి కూరను సూప్, కూర, పప్పు వంటి వివిధ రూపాల్లో తీసుకోవచ్చు. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది మరియు ప్రతి ఒక్కరూ దీనిని తమ ఆహారంలో చేర్చుకోవాలని సిఫార్సు చేయబడింది. పొన్నగంటి కూరను ఎలా వండాలో ఇక్కడ కొన్ని చిట్కాలు ఉన్నాయి పొన్నగంటి కూరను శుభ్రంగా కడిగి చిన్నగా తరుగుకోవాలి. నూనెలో ఆవాలు, జీలకర్ర వేసి వేయించాలి.తరువాత ఉల్లిపాయ, పచ్చిమిర్చి వేసి వేయించాలి.పొన్నగంటి కూర వేసి కాసేపు వేయించాలి.రుచికి తగినంత ఉప్పు, కారం వేసుకోవాలి. కొద్దిగా నీరు పోసి మూత పెట్టి ఉడికించాలి.కూర ఉడికిన తరువాత కొత్తిమీర వేసి దించుకోవాలి.పొన్నగంటి కూరను వారానికి ఒకసారైనా తీసుకోవడం మంచిది.

# కీళ్ల నొప్పులకు దివ్యౌషధం.. రోజూ ఒక స్పూన్ ఈ గింజలు తింటే ఇక జన్మలో రావు!

జనపనారతో సంచులు కుడతారు. ఈ నారతో తాళ్లు , అల్లికలు అల్లుతారని తెలుసు . కానీ జనప విత్తనాలు తినొచ్చని మనలో చాలామందికి తెలీదు. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఆరోగ్యానికి నిపుణులు చెబుతున్నారు. జనప విత్తనాలు, శాస్త్రీయ నామం కార్కోరస్ ఒలిటోరియస్. పోషకాలతో నిండి ఉన్నాయి . వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే లాభాలను చూద్దాం.. పోషకాలతో సమృద్ధి: జనప విత్తనాలలో ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు ఖనిజాలు (కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం), యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. తెలుగు రాష్ట్రాల నుంచి తొలి వందేభారత్ స్లీపర్ – రూట్ ఖరారు..!! రోగనిరోధక శక్తిని పెంచుతుంది: జనప విత్తనాలలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. జీర్ణక్రియకు తోడ్పాటు: జనప విత్తనాలలో అధిక ఫైబర్ కంటెంట్ ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: జనప విత్తనాలలో ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ఖీవఇనీఎవనిటవట ‘కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!” ఎముకలను బలపరుస్తుంది: జనప విత్తనాలలో కాల్షియం, మెగ్నీషియం , ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు ఉంటాయి, ఇవి ఎముకలను బలపరుస్తాయి , బోలు ఎముకల వ్యాధిని నివారిస్తాయి. కీళ్లనొప్పుల నుంచి బయటపడొచ్చు. తరచూ వీటిని తీసుకోవడం వల్ల ఉపసమనం పొందవచ్చు. చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది: జనప విత్తనాలలో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి . వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: జనప విత్తనాలలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది . క్యాలరీలు తక్కువగా ఉంటాయి, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జనీబీ “ఏపీ ఇంటర్ ప్రాక్టికల్స్ హాల్‌టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారా..?” రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది:




# వచ్చే జన్మలో ఆ హీరోయిన్ గా పుట్టాలనుంది: అనిల్ రావిపూడి



పటాస్ సినిమాతో డైరెక్టర్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అనిల్ రావిపూడి ఆ తర్వాత స్టార్ హీరోలతో సినిమాలను చేసుకుంటూ వారితో కామెడీ పండిస్తూ ఫ్యామిలీ ఆడియన్స్ ను టార్గెట్ చేసి సినిమాలు తీసి సూపర్ హిట్లు అందుకుంటూ వస్తున్నాడు. టాలీవుడ్ లో ఇప్పటివరకు అపజయమెరగని డైరెక్టర్ గా రాజమౌళి తర్వాత అనిల్ రావిపూడినే ఉన్నాడు. తాజాగా మొన్న సంక్రాంతికి విక్టరీ వెంకటేష్ తో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు అనిల్. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో ట్రయాంగిల్ లవ్ కామెడీగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 300 కోట్లకు పైగా వసూలు చేసి కలెక్షన్ల వర్షం కురిపించింది. ఈ సినిమా వల్ల నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు ప్రతీ ఒక్కరూ లాభపడ్డారు. ంశ్రీబనీ సంక్రాంతికి వస్తున్నాం సినిమా తర్వాత అనిల్, మెగాస్టార్ చిరంజీవితో ఓ కామెడీ ఎంటర్టైనర్ ను చేయనున్నట్టు ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి అనిల్- చిరంజీవి సినిమాను నిర్మించనున్నాడు. త్వరలోనే ఆ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ ను అనిల్ మొదలుపెట్టనున్నాడని సమాచారం. ఇదిలా ఉంటే రీసెంట్ గా విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న లైలా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు చిరంజీవి చీఫ్ గెస్టుగా హాజరవగా, అనిల్ రావిపూడి కూడా మరో గెస్టుగా వచ్చాడు. ఈవెంట్ లో యాంకర్ సుమ వచ్చే జన్మలో ఆడపిల్లగా పుట్టే ఛాన్స్ ఉంటే ఏ హీరోయిన్ గా పుట్టాలనుకుంటున్నారని అనిల్ ను అడిగింది. దానికి అనిల్ చెప్పిన సమాధానం ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది. అప్పటి జెనరేషన్ లో అయితే శ్రీదేవి లాగా అని, ఇప్పుడైతే తమన్నా లాగా పుట్టాలని కోరుకుంటున్నట్టు అనిల్ సమాధానం చెప్పడంతో అక్కడ మొత్తం అరుపులు, కేకలు వినిపించాయి. దీన్ని బట్టి చూస్తుంటే అనిల్ కు శ్రీదేవి, తమన్నా అంటే ఇష్టమని అర్థమవుతుంది. ఇక లైలా విషయానికొస్తే విశ్వక్ సేన్ రెండు పాత్రల్లో కనిపించిన ఈ సినిమా ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ కానుంది.

# 'తండేల్' కోసం ఫిబ్రవరి 14 న రిపీటెడ్ లవర్స్!

నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన 'తండేల్' భారీ విజయం దిశగా దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సినిమా 50 కోట్లకు పై గా వసూళ్లను సాధించించి వంద కోట్ల వసూళ్ల దిశగా అడుగులు వేస్తోంది. సినిమా భారీ విజయం సాధించడంతో టీమ్ అంతా ఎంతో సంతోషంగా కనిపిస్తుంది. చాలా కాలం తర్వాత చైతన్య కి మరో బ్లాక్ బస్టర్ పడటంతో అక్కినేని కుటుంబం సహా, అభిమానులంతా ఎంతో ఎగ్జైట్ మెంట్ కి గురవుతున్నారు. అనిల్ రావిపూడి ముఖ్యంగా ఈసినిమా చందు మొండేటి అన్నట్లు ప్రేమికులకు బాగా కనెక్ట్ అవుతుంది. రిలీజ్ కి ముందే రిపీటెడ్ లవర్స్ ఈ సినిమాకి ఉంటారని చెప్పారు. ఆయన చెప్పినట్లే ప్రేమికుల హృదయాల్ని సినిమా హత్తుకుంటుంది. ప్రేమికుల ఎడబాటును..భావోద్వేగాలను చందు ఆవిష్కరించిన తీరుకు ప్రేమికులంతా ఫిదా అవుతున్నారు. ఓ భగ్న ప్రేమికుడు అయితే థియేటర్లో తన ప్రేయసిని గుర్తు చేసుకుని



ఎంతో ఎమోషనల్ కు గురయ్యాడు. ఇప్పటికే ఆ వీడియో నెట్టింట కూడా వైరల్ అయిన సంగతి తెలిసిందే. మేనల్లుడితో ధనుష్ లవ్ గేమ్ ఇక ఈ సినిమాకు ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం మరింత కలిసొచ్చే రోజుగా చెప్పాలి. ప్రేమికుల దినోత్సవం వస్తోన్న రోజుల్లోనే సినిమా రిలీజ్ అవ్వడం కూడా కలిసొస్తుంది. ఫిబ్రవరి 14కి ఇంకా నాలుగు రోజులు సమయం ఉంది. ఈ నేపథ్యంలో ఆ స్పెషల్ డేని జంటలు తండేల్ థియేటర్లో ఆస్వాదించాలని ప్లాన్ చేసుకుంటున్నారట. లవర్స్ డే రోజున పబ్లిక్ పార్కుల్లో...ప్రదేశాల్లో ప్రేమికులు కనిపించడానికి వీలు లేదు. పెళ్లి రోజు మహేష్ పోస్ట్ వైరల్ అలా కనిపిస్తే వివిధ సంఘాలు పెళ్లిళ్లు చేసేస్తుంటారు. ప్రముఖంగా మేజర్ సిటీస్ లో ఈ సమస్య తలెత్తుతుంది. అదే థియేటర్లో అయితే ఎలాంటి సమస్య ఉండదు. ప్రేమికుల రోజున లవ్ స్టోరీ చూస్తే అదో మెమోరీగానూ మిగిలి పోతుంది. ఈ నేపథ్యంలో వెలెంటైన్స్ డే రోజున చాలా మంది ప్రేమికులు తండేల్ థియేటర్లో ఉండే అవకాశం ఉంటుంది. ఇప్పటికే చాలా మంది ప్రేమికులు తండేల్ వీక్షించారు. కానీ ఫిబ్రవరి 14న రి రిపీటెడ్ లవర్స్ ఎక్కువగా ఉంటారని మేకర్స్ కూడా భావిస్తున్నారు.

# 'జాబిలమ్మ నీకు అంత కోపమా' ట్రైలర్.. మేనల్లుడితో ధనుష్ లవ్ గేమ్

సౌత్ ఇండస్ట్రీలో హీరో ధనుష్ క్రేజ్ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. తమిళంలోనే కాకుండా తెలుగులో కూడా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నాడు. నటనలో కూడా ఓ ప్రత్యేకమైన స్టైల్ ను ఏర్పరుచుకున్న ధనుష్, దర్శకుడిగానూ తన ప్రతిభను నిరూపించుకుంటున్నాడు. ఇప్పుడు మూడోసారి దర్శకుడిగా వ్యవహరిస్తూ తన క్రియేటివ్ టాలెంట్‌ను మరోసారి చాటేందుకు సిద్ధమయ్యాడు. "జాబిలమ్మ నీకు అంత కోపమా" పేరుతో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 21న తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేయబోతున్నారు అనిల్ రావిపూడి తెలుగులో ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్స్ ద్వారా సినిమా విడుదల కాబోతోంది. ఇక ఇటీవల విడుదలైన తెలుగు ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇందులో హీరో




చెప్పిన "జాలీగా రండి.. జాలీగా వెళ్లండి" అనే డైలాగ్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి సంబంధించిన మరో విశేషం ఏమిటంటే, ఇందులో ధనుష్ తన అక్క కొడుకు పవిష్‌ను హీరోగా పరిచయం చేస్తున్నాడు. పవిష్ సరసన అనికా సురేంద్రన్ నటించగా, ప్రియా ప్రకాష్ వారియర్, మాథ్యూ థామస్, సతీష్, వెంకటేష్, రమ్య రంగనాథన్ వంటి ప్రముఖ నటీనటులు కూడా ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు అంతేకాకుండా, ప్రియాంక మోహన్ "గోల్డెన్ స్పారో" పాటలో గెస్ట్ రోల్ చేయడం కూడా ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా మారింది. యూత్‌ను ప్రధానంగా టార్గెట్ చేస్తూ తీసిన ఈ చిత్రంలో సరికొత్త లవ్ గేమ్ ఉన్నట్లు అనిపిస్తోంది. ప్రేమ, భావోద్వేగాలతో పాటు కామెడీ సమపాళ్లలో మేళవిస్తూ తెరకెక్కినట్లు కనిపిస్తోంది. నార్మల్ స్టోరీ లైన్ లోనే కొత్త తరహా ఎలిమెంట్స్ ను హైలెట్ చేసినట్లు తెలుస్తోంది. లవ్ కి, లవ్ ఫెయిల్యూర్ కి మధ్యలో ఉండే ఎమోషన్స్ తో అబ్బాయి ప్రేమకథగా ఉండనున్నట్లు అర్థమవుతుంది పెళ్లి రోజు మహేష్ పోస్ట్ వైరల్ అలాగే ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ పెళ్లిలో అబ్బాయి ఎదుర్కొనే అనుభవాలను డిఫరెంట్ గా చూపించనున్నట్లు అర్థమవుతుంది. నిర్మాణ సంస్థ వుండర్ బార్, ఖీఐ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రూపొందిన ఈ సినిమా ఇప్పటికే తమిళ ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పరచుకుంది.



# వైజాగ్, హైదరాబాద్ షెడ్యూల్స్ తో ముగింపు!

సూపర్ స్టార్ రజనీకాంత్ 171 చిత్రం 'కూలీ' లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఇందులో రజనీ గోల్డ్ స్మగ్లర్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన రజనీ ఫస్ట్ లుక్ సహా ప్రచార చిత్రాలన్నీ భారీ బజ్ ని తీసుకొచ్చాయి. ఈ సినిమా కొన్ని నెలలుగా సెట్స్ లోనే ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా షూటింగ్ ముగింపు దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది.అనిల్ రావిపూడి ప్రస్తుతం షూటింగ్ చెన్నైలో జరుగుతోంది. చెన్నై విమానశ్రయంలో రజనీకాంత్ పై కీలక సన్నివేశాలు చిత్రీక రించారు. దీంతో అక్కడ షెడ్యూల్ ముగిసినట్లు తెలుస్తోంది. త్వరలో వైజాగ్ లో కొత్త షెడ్యూల్ మొదలవుతుంది. అక్కడ కొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారుట. వైజాగ్ లోనే పది రోజులకు పైగా షూటింగ్ చేస్తారని సమాచారం. అనంతరం అదే షెడ్యూల్ లోభాగంగా హైదరాబాద్ లో నూ కొంత పార్టు షూటింగ్ కంటున్యూటీగా ఉంటుందని తెలుస్తోంది.అలాగే ఇదే నెలలో సినిమాకి సంబంధించిన తొలి గ్లింప్స్ రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. దీనిపై వచ్చే వారంలో స్పష్టత వస్తుందని సమాచారం. ఈ చిత్రాన్ని మేలో రిలీజ్ చేయాలని తొలుత ప్లాన్ చేసారు. అయితే షూటింగ్ సహా పోస్ట్ ప్రొడక్షన్ పనులు అనుకున్నటైమ్ లో పూర్తిచేయగల్గితేనే మే లో రిలీజ్ అవుతుంది. లేదంటే? చిత్రాన్ని ఆగస్టులో నే రిలీజ్ చేయాలని మరో ప్రపోజల్ కూడా తెరపైకి వస్తోంది. ఈ సినిమా రిలీజ్ కోసం రజనీకాంత్ కూడా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నారు. 'ఖైదీ', 'విక్రమ్' తర్వాత లోకేష్ తో సినిమా చేయాలని పట్టుబట్టి మరీ రజనీకాంత్ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా కోసం రజనీ ఆన్ సెట్స్ లో అంతే కష్ట పడుతున్నారు. వయసు మర్చిపోయి మరీ రజనీకాంత్ యాక్షన్ సన్నివేశాల్లో ఎంతో ఎఫెర్ట్ పెట్టి పని చేస్తున్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**